E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ

డిజిటల్ పత్రిక




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 178 (కాంప్లిమెంటరీ కాపీ) 2-4 - 2024 పేజీలు : 12

Digital Edition




### తెలంగాణలో

## 15 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ...

హైదరాబాద్ : నేటి నుంచి తెలంగాణలోని 15 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది ఐఎండీ. తెలంగాణలో ఎండలు..దంచికొడుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో 43 డిగ్రీల మార్క్ ను దాటాయి ఉష్ణోగ్రతలు. ఇవాళ ఉదయం నుంచే ఉక్కపోత వాతావరణం..మొదలవుతోంది. దీంతో రాబోయే ఐదు రోజుల పాటు మరింత తీవ్రంగా ఉష్ణోగ్రతలు ఉండనున్నాయట. దీంతో రాబోయే ఐదు రోజుల పాటు బయటకు రాకుండదని ప్రజలకు వార్నింగ్ ఇచ్చింది హైదరాబాద్ వాతావరణ కేంద్రం. వివరాలు 2లో



## ఐటి నోటీసులపై కాంగ్రెస్‌కు ఊరట

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికలకు ముందు రూ.3,500 కోట్లకు పైగా పన్ను బకాయిలపై కాంగ్రెస్ పార్టీకి ఊరట లభించింది. పన్ను రికవరీకి సంబంధించి ప్రతిపక్ష పార్టీపై ఎలాంటి చర్యలు తీసుకోబోమని కేంద్రం సోమవారం సుప్రీంకోర్టుకు తెలిపింది. లోక్‌సభ ఎన్నికల సమయంలో ఏ పార్టీని ఇబ్బందులకు గురిచేయాలనుకోవట్లేదని వెల్లడించింది. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను సుప్రీంకోర్టు జులై 24కు వాయిదా వేసింది. 2లో



## కేసీఆర్ మాటల్లో ఎలాంటి వాస్తవాలు లేవు: డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్: కేసీఆర్ మాటల్లో ఎలాంటి వాస్తవాలు లేవు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఢిల్లీలో భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. 2లో




### తీహార్ జైలుకు కేజ్రీవాల్..

## 15 రోజులు జ్యుడీషియల్ రిమాండ్

హైదరాబాద్ : మద్యం పాలసీ కేసులో ఈడీ కస్టడీలో ఉన్న ఢిల్లీ సీఎం, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు కోర్టు జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. లిక్కర్‌స్కామ్‌లో 15 రోజుల పాటు జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ సోమవారం ఉదయం తీర్పు వెలువరించింది. ఈ కేసులో మార్చి 22న కేజ్రీవాల్‌ను అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. వివరాలు 2లో



## ఎంపీ సీట్ల కోసం కేసీఆర్ మొసలి కన్నీరు.. మంత్రి శ్రీధర్ బాబు

పెద్దపల్లి, : రైతుల పేరిట ప్రతిపక్షాలు రాజకీయాలు చేయొద్దని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుదిళ్ల శ్రీధర్ బాబు హితువు పలికారు. సోమవారం జిల్లా కేంద్రమైన పెద్దపల్లిలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రకృతి వైపరీత్యం వల్ల రాష్ట్రంలో కొంత పంట నష్టం జరిగితే పార్లమెంటు ఎన్నికల్లో లబ్ది పొందేందుకు బిఆర్ఎస్ రాజకీయం చేయడం సిగ్గుచేటు అన్నారు. వివరాలు 2లో



### అత్యంత వేగంగా బీఆర్ఎస్ పతనం ఖాయం...

## కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, ఏప్రిల్ 1: బీఆర్ఎస్ పార్టీ అత్యంత వేగంగా పతనం అవుతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్టీపీసీ విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి కేసీఆర్ సహకరించలేదన్నారు. వివరాలు 2లో

## రికార్డు స్థాయికి పెరిగిన బంగారం ధర

హైదరాబాద్: అంతర్జాతీయంగా బంగారానికి డిమాండ్ నెలకొన్న నేపథ్యంలో, దేశంలో పుత్తడి ధర మరోసారి పెరిగింది. అది కూడా రికార్డు స్థాయిలో పెరిగింది. ప్రస్తుతం దేశంలో 24 క్యారట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.70,978గా ఉంది. ఒక్కరోజులో రూ.వెయ్యికి పైగా ధర పెరిగి, సరికొత్త గరిష్ఠ ధర నమోదైంది. అమెరికా ద్రవ్యోల్బణం డేటా ఆశించిన స్థాయిలో ఉండడం, జూన్ నుంచి ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గించే అవకాశాలు ఉండడం వంటి అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో, అంతర్జాతీయంగా బంగారం రేట్లకు రెక్కలొచ్చాయని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా, చైనా నుంచి పసిడికి గిరాకీ ఎక్కువగా ఉండడం కూడా రికార్డు గరిష్ఠానికి ఓ కారణమని భావిస్తున్నారు.



# తెలంగాణలో 15 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ..

హైదరాబాద్ : నేటి నుంచి తెలంగాణలోని 15 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది ఐఎండీ. తెలంగాణలో ఎండలు..దంచికొడుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో 43 డిగ్రీల మార్క్ ను దాటాయి ఉష్ణోగ్రతలు. ఇవాళ ఉదయం నుంచే ఉక్కపోత వాతావరణం..మొదలవుతోంది. దీంతో రాబోయే ఐదు రోజుల పాటు మరింత తీవ్రంగా ఉష్ణోగ్రతలు ఉండనున్నాయట. దీంతో రాబోయే ఐదు రోజుల పాటు బయటకు రాకుండదని ప్రజలకు వార్నింగ్ ఇచ్చింది హైదరాబాద్ వాతావరణ కేంద్రం. అటు నేటి నుంచి 15 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన ఐఎండీ..ఉత్తర తెలంగాణ జిల్లాలకు అధికంగా వడగాడ్పుల ముప్పు ఉంటుందని హెచ్చరించింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబ్ నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. నేటి నుంచి కొన్ని జిల్లాల్లో 3 నుంచి 4 డిగ్రీల మేర పెరగనున్నాయి ఉష్ణోగ్రతలు.. సాధారణం కంటే అధికంగా నమోదవుతున్నాయి రాత్రిపూట ఉష్ణోగ్రతలు. ఎండల తీవ్రతతో ప్రజలు అవసరమైతేనే బయటకు రావాలని హెచ్చరించింది ఐఎండీ.

## ఎంపీ సీట్ల కోసం కేసీఆర్ మొసలి కన్నీరు.. మంత్రి శ్రీధర్ బాబు

పెద్దపల్లి, ః రైతుల పేరిట ప్రతిపక్షాలు రాజకీయాలు చేయొద్దని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుదిళ్ల శ్రీధర్ బాబు హితువు పలికారు. సోమవారం జిల్లా కేంద్రమైన పెద్దపల్లిలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రకృతి వైపరీత్యం వల్ల రాష్ట్రంలో కొంత పంట నష్టం జరిగితే పార్లమెంటు ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు బిఆర్ఎస్ రాజకీయం చేయడం సిగ్గుచేటు అన్నారు.

అధికారంలో ఉన్న పది సంవత్సరాలపాటు రైతుల ను పట్టించుకోని కేసీఆర్ ఎంపీ సీట్ల కోసం దొంగ కన్నీరు కారుస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. టేలండ్ ప్రాంత రైతులు పంట నష్టపోకుండా ఉండేందుకు తమ ఎమ్మెల్యేలు కృషి చేస్తున్నామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో మంథని ప్రాంతానికి చుక్క నీరు కూడా రాలేదని, మూడు పిల్లర్లు కుంగిపోయి ప్రాజెక్టు ఉనికికి ప్రమాదం ఏర్పడిందని ఈ పాపం గత ప్రభుత్వానిది కాదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో విద్యుత్ కొరత లేకుండా ఉండేందుకు గత ప్రభుత్వం ఫిబ్రవరి, మార్చ్ మాసాల్లో వినియోగించిన కరెంట్ కంటే ఎనిమిది శాతం అధికంగా కరెంటు కొనుగోలు చేసి మరీ సరఫరా చేస్తున్నామన్నారు.

రాష్ట్రంలో ఎటువంటి విద్యుత్ కొరతలు లేవని, ప్రతిపక్షాలు అసత్యపు ప్రచారాలు చేస్తున్నాయని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి జీరో బిల్లు అందిస్తామన్నారు. సాంకేతిక సమస్యలతో జీరో బిల్లు రాకుంటే సంబంధిత ఎంపీడీవో కార్యాలయం తో పాటు మున్సిపల్ కార్యాలయంలో సవరణ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడుకున్న వినియోగదారులు బిల్లులు కట్టాల్సిన అవసరం లేదని, బిల్లు కట్టకుండా వారి సరఫరాను విద్యుత్ శాఖ సిబ్బంది తొలగించకుండా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. ప్రకృతి వైపరీత్యం వల్ల కొంత పంట నష్టం జరిగిందని, నిజంగా పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తమ ప్రభుత్వం పక్కాగా అమలు చేస్తుందన్నారు. ఉచిత బస్సు ప్రయాణంలో భాగంగా ఇప్పటికే 35 కోట్ల ఫ్రీ టికెట్లు జారీ చేశామన్నారు. 500 రూపాయలకే సిలిండర్ అందిస్తున్నామని, ఆరోగ్యశ్రీని 10 లక్షల రూపాయలకు పెంచామని పెద్దపెల్లి జిల్లాలో 15 కోట్ల రూపాయల వైద్య సేవలను ప్రజలు వినియోగించుకున్నారన్నారు. ఎన్నికల తర్వాత పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెడతామని ఆరు గ్యారెంటీలో ప్రతి పథకానికి పూర్తిస్థాయిలో నిధులు కేటాయిస్తామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేసిందని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఐదు సంవత్సరాలలోపు ప్రతిపాక రిజర్వాయర్ను పూర్తి చేస్తామన్నారు.సమాజంలో నాలుగో పిల్లర్ గా ఉన్న జర్నలిస్టులకు ఎన్నికల ముఖ్యగానే ఇంటి స్థలాలు, ఇండ్ల మంజూరు పై నిర్ణయం తీసుకుంటామన్నారు. ఫోన్ టాపింగ్ అతిపెద్ద నేరమని, చట్టానికి ఎవరూ అతీతులు కారని తప్పు చేసిన వారు శిక్ష అనుభవించక తప్పదు అన్నారు. మేము ఆరోపిస్తే కాంగ్రెస్ ఆరోపిస్తుందని గగ్గోలు పెడతారని, కానీ బారాస పార్లమెంటు అభ్యర్థి కడియం కావ్య లిక్కర్ స్కాం ఫోన్ టాపింగ్ ఇతర అవినీతి ఆరోపణలపై ప్రజలకు జవాబు చెప్పలేకపోతున్నామని పోటీ నుండి తప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారన్నారు. మీడియా సమావేశంలో పెద్దపెల్లి రామగుండం ఎమ్మెల్యేలు విజయరమణారావు, మక్కాన్సింగ్ తో పాటు కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## అత్యంత వేగంగా బీఆర్ఎస్ పతనం ఖాయం... కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, ఏప్రిల్ 1: బీఆర్ఎస్ పార్టీ అత్యంత వేగంగా పతనం అవుతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్టీపీసీ విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి కేసీఆర్ సహకరించలేదన్నారు. ప్రారంభోత్సవానికి మాత్రమే కేసీఆర్ వచ్చారని తెలిపారు. ఆ తర్వాత ఎప్పుడూ కేసీఆర్ దానిని పట్టించుకోలేదని విమర్శించారు. తండ్రీ, కొడుకులతోనే తెలంగాణ నాశనమయిందని వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్‌నుచూసి జాలిపడాలన్నారు. ఓటమి తర్వాత కూడా ఆయన సీఎం అయినట్టు ఫీల్ అవుతున్నారని అన్నారు. పదేళ్లుగా దేశంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలపైనే బీజేపీ ప్రచారం ఉంటుందని వెల్లడించారు. సీఎం కావాలనుకున్న కేటీఆర్ ఆశలయ అడియాశలు అయ్యాయన్నారు.



**తీహార్ జైలులో కేజ్రీవాల్ దినచర్య ఇలా...**

అవినీతి ఆరోపణలు లేకుండా మోదీ పాలన సాగిందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో కేవలం ప్రకటనలకే పరిమితం అయ్యిందన్నారు. ప్రజల బ్రతుకులు మారలేదన్నారు. తాత్కాలికంగా ఓట్లు పొందేందుకే కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం చేసిందని విమర్శించారు. ప్రపంచానికే సాయం చేసే స్థాయికి భారత్ ఎదిగిందన్నారు. సంక్షేమం కోసం 34 లక్షల రూపాయలు ఖర్చు చేసింది మోదీ ప్రభుత్వమని తెలిపారు. దేశంలో డిజిటల్ విప్లవం తీసుకుని వచ్చామమని.. జీఎస్టీ వ్యాపారస్తులకు వరంగా మారుతోందన్నారు. 1.66 లక్షల కోట్ల రూపాయలు ప్రతి ఏటా జీఎస్టీ ద్వారా దేశానికి ఆదాయం వస్తుందన్నారు. 26,500 కోట్ల డిజిటల్ ట్యాన్జక్షన్స్ దేశవ్యాప్తంగా జరిగాయన్నారు. ఎంఎస్ఎంఈల ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగాలు వచ్చాయన్నారు. జనధన్ ఖాతాలతో 2 లక్షల కోట్ల రూపాయలు నేడు వారి సేవింగ్స్ అకౌంట్‌లలో జమ చేసుకున్నారన్నారు. పన్ను రాయితీ 7 లక్షల రూపాయలకు పెంచింది మోదీ ప్రభుత్వమని చెప్పారు. హైదరాబాద్ మెట్రోకు 12 వేల కోట్ల రూపాయలు ఆర్థిక సాయం చేసిందన్నారు. జాతీయ రహదారుల నిర్మాణంతో ప్రమాదాలు తగ్గిపోయాయన్నారు. 20 వేల కిలోమీటర్ల మేర రైల్వే లైన్‌లకు విద్యుదీకరణ పూర్తి అయ్యిందన్నారు. రోడ్ నెట్వర్క్‌లో ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉన్నామన్నారు. 101 దేశాలకు కరోనా వ్యాక్సిన్ అందజేశామని.. 411 కంపెనీలు దేశంలో సెల్‌ఫోన్ ఉత్పత్తి చేస్తున్నాయని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## ఐటి నోటీసులపై కాంగ్రెస్‌కు ఊరట

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికలకు ముందు రూ.3,500 కోట్లకు పైగా పన్ను బకాయిలపై కాంగ్రెస్ పార్టీకి ఊరట లభించింది. పన్ను రికవరీకి సంబంధించి ప్రతిపక్ష పార్టీపై ఎలాంటి చర్యలు తీసుకోబోమని కేంద్రం సోమవారం సుప్రీంకోర్టుకు తెలిపింది. లోక్‌సభ ఎన్నికల సమయంలో ఏ పార్టీని ఇబ్బందులకు గురిచేయాలనుకోవట్లేదని వెల్లడించింది. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను సుప్రీంకోర్టు జులై 24కు వాయిదా వేసింది. ఐటి నోటీసులపై కాంగ్రెస్ సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్‌పై నేడు జస్టిస్ బి.వి. నాగరత్న నేతృత్వంలోని ధర్మాసనం నేడు విచారణ చేపట్టింది. ఎన్నికల సమయంలో ప్రతిపక్ష పార్టీలపై కేంద్రం ఎలాంటి బలవంతపు చర్యలు చేపట్టబోదని ఈ సందర్భంగా సొలిసిటర్ జనరల్ తుషార్‌మెహతా కోర్టుకు తెలిపారు. కాంగ్రెస్ ఖాతాల నుండి రూ.135 కోట్లు రికవరీ చేసుకోవడంతో పాటు ఈ ఏడాది 20శాతం చెల్లించాల్సిందిగా అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. అయితే తర్వాత రూ.1700 కోట్లకు నోటీసులు అందాయని, దీంతో ఈ మొత్తం వ్యవహారాన్ని ఎన్నికల తర్వాత పరిష్కరిస్తామని, అప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోబోమని తుషార్ మెహతా తెలిపారు. ఆస్తులను జప్తు చేయడం ద్వారా రూ. 135 కోట్లు వసూలు చేసిందని కాంగ్రెస్ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. తమది లాభార్జన సంస్థ కాదని, కేవలం రాజకీయ పార్టీ మాత్రమేనని అన్నారు. అయితే ఈ అంశంపై వివరణనివ్వాల్సి వుందని తుషార్ మెహతా తెలిపారు. కాగా, ఐటి నోటీసులు కేంద్ర ప్రభుత్వ 'టాక్స్ టెర్రరిజమ్' అని కాంగ్రెస్ వ్యాఖ్యానించింది. ఈ చర్య ఎన్నికల ముందు తమ పార్టీని ఆర్థికంగా ఉక్కిరిబిక్కిరి చేసే యత్నమని పేర్కొంది. ఎన్నికలకు విఘాతం కలిగించే చర్యఅని, ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకోవాలని పిటిషన్‌లో కోరింది.

## కేసీఆర్ మాటల్లో ఎలాంటి వాస్తవాలు లేవు: డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్: కేసీఆర్ మాటల్లో ఎలాంటి వాస్తవాలు లేవు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఢిల్లీలో భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. వాస్తవాలను దాచి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు కేసీఆర్. కాళేశ్వరంలో జరిగిన పొరపాటును కేసీఆర్ ఒప్పుకోవడం లేదు. పదేళ్లలో కేసీఆర్ ఏం చేశారని ప్రశ్నించారు. రాష్ట్రంలోని అనేక సమస్యలకు బీఆర్ఎస్ పాలనే కారణం అన్నారు. ఎన్టీపీసీ తెచ్చానని కేసీఆర్ చెప్పుకుంటున్నారు. ఎన్టీపీసీ ప్రాజెక్ట్ అప్పుడే ఎందుకు ప్రారంభించలేదన్నారు. నీళ్ల గురించి, కాళేశ్వరం గురించి వాస్తవాలు చెప్పలేదు. యాదాద్రి ప్రాజెక్టు ఎప్పుడు ప్రారంభించారు..? ఎవరి వల్ల ఆలస్యం జరిగిందని ప్రశ్నించారు భట్టి. వ్యవస్థలను దారికి తీసుకొచ్చేందుకు మూడు నెలలుగా ప్రయత్నిస్తున్నాం. యాదాద్రి ప్రాజెక్ట్ నిర్మించిన స్థలమే కరెక్ట్ కాదన్నారు. నీ మైకు సరిగ్గా పని చేయకపోతే.. దానికి కరెంట్ పోయిందనడం కరెక్ట్ కాదన్నారు. ఇప్పుడు ఎన్టీపీసీ మొదలు పెడితే దాదాపు ఐదేళ్ల సమయం పడుతుందని భట్టి విక్రమార్క తెలిపారు.

## తీహార్ జైలుకు కేజ్రీవాల్.. 15 రోజులు జ్యుడీషియల్ రిమాండ్

హైదరాబాద్ : మద్యం పాలసీ కేసులో ఈడీ కస్టడీలో ఉన్న ఢిల్లీ సీఎం, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు కోర్టు జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. లిక్కర్‌స్కామ్‌లో 15 రోజుల పాటు జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ సోమవారం ఉదయం తీర్పు వెలువరించింది. ఈ కేసులో మార్చి 22న కేజ్రీవాల్‌ను అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. రౌస్ అవెన్యూ కోర్టు ఆయనకు వారం రోజుల పాటు ఈడీ కస్టడీకి అప్పగించింది. ఆ గడువు మార్చి 28న ముగియడంతో కోర్టులో హాజరుపరుచగా ఢిల్లీ సీఎంకు మరో మూడు రోజులు కస్టడీ విధించింది. కోర్టు విధించి ఈడీ కస్టడీ నేటితో ముగిసింది. దీంతో అధికారులు ఆయన్ని ఇవాళ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచారు. భారీ భద్రత మధ్య ఆయన్ను కోర్టుకు తీసుకువచ్చారు. స్పెషల్ జడ్జి కావేరి బవేజా ముందు ఆయన్ను ప్రొడ్యూస్ చేశారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్‌కు కోర్టు రిమాండ్ విధించింది. ఏప్రిల్ 15 వరకూ జ్యుడీషియల్ రిమాండ్ విధిస్తూ తీర్పు వెలువరించింది. ఢిల్లీ సీఎంను తీహార్ జైలుకు పంపాలని ఆదేశించింది. కోర్టుకు తీసుకువస్తున్న సమయంలో రిపోర్టర్లు కేజ్రీని ప్రశ్నించారు. ప్రధాని మోడీ చేస్తోంది దేశానికి మంచిది కాదు అని కేజ్రీవాల్ ఈ సందర్భంగా అన్నారు. అయితే, తనను అక్రమంగా అరెస్ట్ చేశారంటూ ఇప్పటికే ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన కేజ్రీవాల్ పిటిషన్ మంగళవారం విచారణకు రానుంది.

# పాలిటిక్స్‌లో కింగ్స్! రాజ కుటుంబాల రాజసం

దేశ రాజకీయాల్లో రాజకుటుంబాల ఆధిపత్యం కొనసాగుతూ వస్తోంది. గతంలో కాంగ్రెస్ నుంచి ఎక్కువ మంది రాజకుటుంబానికి చెందిన వ్యక్తులు ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆసక్తి చూపించేవారు. ప్రస్తుతం మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో రాజకుటుంబానికి చెందిన వ్యక్తులు టికెట్ల కోసం బీజేపీకి క్యూ కడుతున్నారు. ఇప్పటి వరకు మొత్తం 12 మంది రాజకుటుంబీకులు రాజకీయాల్లో ఉండగా.. వీరిలో అయిదుగురు కొత్తగా బరిలో దిగుతున్న వారున్నారు. మరో ఏడుగురు ఇంతకుముందే పాలిటిక్స్‌లో రాణించి మంచి పేరు తెచ్చుకున్నారు. దేశ వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల కోలహలం మొదలైంది. ప్రధాన పార్టీలన్నీ అభ్యర్థులను ప్రకటించాయి.. ప్రచారంలో దూసుకెళ్తున్నాయి. ఈ క్రమంలో సినీ రంగంతో పాటు, రాజకుటుంబానికి చెందిన వ్యక్తులకు వివిధ పార్టీలు సీట్లు కేటాయిస్తున్నాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ రాజ కుటుంబాలకు చెందిన వారికి అధికంగా టికెట్లు కేటాయించింది. ఈ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఇప్పటివరకు ప్రకటించిన అభ్యర్థుల్లో 12మంది రాజకుటుంబాలకు చెందిన వారున్నారు. వీరిలో ఐదుగురు తొలిసారి ఎన్నికల్లో పోటీ చేస్తుండగా, మరో ఏడుగురు ఇప్పటికే రాజకీయాల్లో ఉన్నారు.

**మైసూర్ రాజకుటుంబం**

బీజేపీ మార్చి 13న విడుదల చేసిన రెండో జాబితాలో మైసూర్ లోక్ సభ స్థానానికి బీజేపీ అభ్యర్థిని ప్రకటించింది. ఇక్కడ సిట్టింగ్ ఎంపీ ప్రతాప్ సింహను కాదని, మైసూర్ రాజకుటుంబానికి చెందిన యదువీర్ కృష్ణదత్ చామరాజ వడియార్‌ను రంగంలోకి దించింది. యదువీర్ తాతయ్య శ్రీకంఠదత్త నరసింహరాజ వడియార్ మైసూర్ నుండి నాలుగుసార్లు కాంగ్రెస్ ఎంపీగా ఉన్నారు. 2004 లోక్‌సభ ఎన్నికల్లో ఓటమితో ఆయన రాజకీయాల నుంచి తప్పుకున్నారు. ప్రస్తుతం ఆయన మనవడు మైసూర్ నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు.

**త్రిపురలో కూడా..**



మరోవైపు త్రిపుర తూర్పు లోక్‌సభ స్థానం నుండి సిట్టింగ్ ఎంపీ రేవతికి టికెట్ నిరాకరించిన బీజేపీ.. ఆస్థానంలో కీర్తి సింగ్ దేవ్ వర్మను అభ్యర్థిగా ప్రకటించింది. మాణిక్య రాజ కుటుంబానికి చెందిన కీర్తిసింగ్ దేవ్.. తిప్ర మోతా పార్టీ నేత ప్రద్యోత్ దేవ్ వర్మకు అక్క. తిప్ర మోత పార్టీ ఇటీవల ఎన్డీఏ కూటమిలో చేరి ఇప్పుడు త్రిపుర రాష్ట్ర ప్రభుత్వంలో భాగస్వామిగా ఉంది. బీజేపీ మాజీ ఎంపీ అర్కా కేశరి దేవ్ భార్య మాళవిక కేశరి దేవ్‌ను బీజేపీ ఒడిశాలో టికెట్ కేటాయించింది. ఆమె కలహండి రాజకుటుంబానికి చెందిన వ్యక్తి. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రలోనూ బీజేపీ రాజకుటుంబానికి చెందిన వ్యక్తులను బరిలోకి దింపిది. వీరి ప్రభావం ఏ మాత్రం ఉండబోతుందనేది జూన్ 4 ఫలితాలతో తేలనుంది.

## ధ్వజ స్తంభ ప్రతిష్ట కార్యక్రమం



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

పట్టణంలోని స్థానిక 27 వార్డులోని శ్రీరామ నవమి పందిరి వద్ద 72 వ శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ కోసం సోమవారం ఉదయం" ధ్వజ స్తంభ ప్రతిష్ట" కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మొదట మేళ్లచెరువు అప్పయ్య శాస్త్రి ప్రసాదు శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ మరియు ఇతర పూజా కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ధ్వజ స్తంభ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళీ హరిశ్చంద్ర గుప్తా,ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పోకల లింగయ్య,రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు పజ్జూరి జయహారి,కమిటీ సభ్యులు పోకల వేణు,అయిత శ్రీకాంత్,బచ్చు అశోక్,అరుగుల శ్రీనివాస్,బుస్సా పాండు,కందుకూరి శ్రీనివాస్,గిరి,మధు,ప్రభాకర్,చిల కిరణ్,ముప్పారపు రాములు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జనగామ మండల కమిటీ ఎన్నిక




ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

భారతీయ జనతా పార్టీ జనగామ మండల అధ్యక్షుడు లద్దునూరి మహేష్ యాదవ్ అధ్యక్షతన జనగాం జిల్లా కేంద్రంలో జనగామ బీజేపీ మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్ రెడ్డి హాజరై నియామక పత్రాలు అందజేశారు.ఇందులో భాగంగా పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని వారు దిశ నిర్దేశం చేశారు.బిజేపి మండల ఉపాధ్యక్షులుగా బడుగు మార్కండేయులు,బడిక మహేష్, నిమ్మల మధు,రవి,నరేష్ లు,ప్రధాన కార్యదర్శి లు గా నామాల మహేందర్,బండ శ్రీనివాస్,అనిల్, కార్యదర్శులు గా రాజు,కిరణ్ , రఘు,నరేష్ లు,కోశాధికారి గా విశ్వనాధుల రాజు,కార్యవర్గ సభ్యులుగా శివ,దానెల్, పర్శ రాములు,ఉదయ్,రాజు,శ్రీకాంత్ లను ఎన్నుకోవటం జరిగింది.ఈ కార్యక్రమం లో భాగంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్,జిల్లా ప్రధాన కార్యదర్శిలు సౌడ రమేష్,శివరాజ్ యాదవ్,జిల్లా గిరిజన మోర్చ అధ్యక్షులు బానోత్ రాం కోటి,జిల్లా యువమోర్చ అధ్యక్షులు జంగా నర్సింహారెడ్డి,సరికొండ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన రావులపల్లి.

ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రతినిధి





చర్ల మండలం దేవరపల్లి గ్రామంలో కారం ఆనంద్ బాబు మెమోరియల్ దేవరపల్లి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ తొలుత బ్యాటింగ్ చేసి ప్రారంభించారు..

అనంతరం ఏర్పాటుచేసిన ప్రారంభ సభలో రావులపల్లి మాట్లాడుతూ గ్రామాల్లో యువత ఇలాంటి పోటీల ద్వారా క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని అన్నారు. యువత చెడు మార్గంలో ప్రయాణం చేయకుండా ఇలాంటి పోటీలు నిర్వహించడం ద్వారా చైతన్యం పెరుగుతుందని అన్నారు..ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తెల్లం లక్ష్మీనారాయణ. ఆకోజు సునీల్ కుమార్. ఐనవోలు పవన్ కుమార్. గ్రామస్తులు కారం కృష్ణమూర్తి. తెల్లం వెంకటేశ్వర్లు. సూరిబాబు. గ్రామ యువకులు తెల్లం నరసింహారావు కొమరం సమ్మయ్య. నుపా జగపతి. పాయం వేణు.తెల్లం వేణు. వాసం సతీష్. పోడియం సర్వేశ్ .పాయం దినేష్. తదితరులు ఉన్నారు.

## నల్లగొండలో నిర్వహించిన కెవిపిఎస్ జిల్లా కమిటీ సమావేశం




ప్రజా గొంతుక న్యూస్ /షేక్ షాకిర్/ నల్లగొండ

నల్లగొండలో నిర్వహించిన కెవిపిఎస్ జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, ఏప్రిల్ 5వ తేదీన బాబు జగ్జీవన్ రామ్, 11వ తేదీన మహాత్మ జ్యోతిరావు పూలే,14వ తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతుల సందర్భంగా,13వ తేది న నల్లగొండ లో అంబేద్కర్ భవనంలో కే వి పిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే పూలే-అంబేద్కర్ జన జాతర,రక్తదాన శిబిరాన్ని,జిల్లాస్థాయి సెమినార్ ను జయప్రదం చేయాలని కోరారు

## జవహర్ నవోదయ విద్యాలయంలో సీటు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



రాయికల్ మండలంలోని ఇటిక్యాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఒడ్డెరకాలనీ లో 5వ తరగతి చదువుతున్న గుండ.సాహితి తేదీ 20/01/24 రోజున జరిగిన జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షల్లో హాజరై తేదీ 31/4/2024 రోజున వెలువడిన పరీక్షా ఫలితాలలో 6వ తరగతి సీటు సాధించిన విద్యార్థిని ని ఉపాధ్యాయులు, గ్రామ యం.పి.టీ.సీ కొమ్ముల రాధా ఆది రెడ్డి, మాజీ వార్డు సభ్యులు ఎలేటి జలంధర్ రెడ్డి, నాయకులు కొక్కు శేఖర్, గణేష్, విద్యా వేత్తలు అభినందించారు...

# వరి ధాన్యం,కొనుగోలు కమిటీ, సిబ్బందికి శిక్షణ కార్యక్రమం,అవగాహన సదస్సు





– జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

కనీస మద్దతు ధరతో రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.సోమవారం నాడు జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వరి ధాన్యం,కొనుగోలు కమిటీ,సిబ్బందికి శిక్షణ కార్యక్రమం అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస మద్దతు ధరపై (%ూ% గ్రేడ్ - 2203, కామన్ గ్రేడ్ - 2183) రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా టోకెన్ పద్ధతి ద్వారా సేకరించాలన్నారు.కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం తేమ శాతం 17 పైన ఉండేలా చూసుకోవాలన్నారు.వేయింగ్ మెషీన్ లు,ప్యాడీ క్లీనర్లు,గన్నీ బ్యాగులను సరిచూసుకోవాలని,వాటిని సరైన విధంగా నిర్వహించాలని సూచించారు.అదే విధంగా వేసవి దృష్ట్యా రైతులకు,నిర్వాహకులకు, సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది లేకుండా తాగు నీరు,నీడ,షెడ్లు, టెంట్లు,కుర్చీలు తదితర మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు.అలాగే కొనుగోలు కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు.ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కోరారు.అంతకుముందు సంబంధిత కొనుగోలు కేంద్రాల సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణను ఇచ్చి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డీసీఎస్ఓ రోజా రాణి, డీఏవో వినోద్ కుమార్,డీఆర్డీఓ మొగులప్ప, డీఎంఓ నరేందర్ రెడ్డి,డీఎం సీఎస్ ప్రసాద్,డీఆర్డీఏ శ్రీనివాస్,డీపీఎం రాజేందర్ ప్రసాద్,లారీ కాంట్రాక్టర్స్, మిల్లర్లు,కొనుగోలు కేంద్రాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

### వరి ధాన్యానికి గిట్టుబాటు ధర పై రూ.500

# బోనస్ ఎన్నికల హామీని తుంగలో తొక్కుతున్న కాంగ్రెస్

-బీజేపీ జనగామ మండల అధ్యక్షుడు లద్దునూరి మహేష్ యాదవ్

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

ఆరుగాలం కష్టపడి పంట పండింద్దామనుకున్న రైతులకు వర్షాలు లేక కెనాల్ ల ద్వారా నీళ్ళు రాక పంట ఎండిపోయి నష్టపోయిన జనగామ మండలంలోని రైతులను ప్రభుత్వం

ఆదుకోవాలని బీజేపీ జనగామ మండల అధ్యక్షుడు లద్దునూరి మహేష్ యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం పంట నష్ట పోయిన రైతులకు ప్రభుత్వం ఇప్పటి వరకు పరిహారం అందించలేదన్నారు.ఇక ఈ రబీ సీజన్లో సాగు నీరందక వరి పంటలు ఎండి

పోతున్నా పట్టించుకోకపోవడం లేదని,పంటల బీమా

పథకాన్ని అమలు చేయడం లేదని ఆరోపించారు.ఎన్నికల్లో ప్రభుత్వం రైతులకిచ్చిన ఏ ఒక్క హామీనీ అమలు చేయడం లేదన్నారు.వరి ధాన్యానికి గిట్టుబాటు ధర పై రూ.500 బోనస్ ఇస్తామన్న ఎన్నికల హామీని తుంగలో తొక్కుతున్నారని రైతులకు వరి ధాన్యానికి బోనస్ ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.పంట నష్టపోయి పంట ఎండిపోయిన రైతులకు ఎకరాకు రూ.25వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని,తక్షణమే వడ్లకొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ఎన్నికల్లో ఇచ్చినహామీ మేరకు క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటించాలని,రైతులకు రూ.2 లక్షల రుణమాఫీని తక్షణమేఅమలు చేయాలన్నారు.



# సకాలంలో తునికాకు సేకరణ చేపట్టాలి

-ఆదివాసుల ఉపాధి తునికాకు

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్

ప్రజా గొంతుక ఏప్రిల్ 1 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి గడ్డం వెంకటేష్

ములకలపల్లి మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ములకలపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో 2024 తునికాకు సీజన్లో వేలం కాని యూనిట్లను వెంటనే ప్రభుత్వమే చేపట్టి ఆకు సేకరణ చర్యలు తీసుకోవాలని,50 ఆకుల కట్టకు రూ 5/- ధర నిర్ణయించాలని,బీడీ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, బోనస్ బకాయిలు వెంటనే కార్మికులకు చెల్లించాలని, ఆకు సేకరణ లో మరణించిన కార్మికులకు నష్టపరిహారం రూ 10/- లక్షలు చెల్లించాలని, కల్లంలో జరిగే ఇతర పనులన్నింటికి గతం మీద అదనంగా 25% పెంచాలని,కల్లేదారి కమీషన్ పెంచాలని కోరుతూ ములకలపల్లి తహశీల్దార్ కార్యలంయంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు పోతుగంటి లక్ష్మణ్ మాట్లాడుతూ 2024 సంవత్సరానికి సంబందించిన తునికాకు సీజన్లో ఆకు సేకరణ పనులు సకాలంలో చేపట్టి ఏజెన్సీ ప్రాంతం పేదలకు ముఖ్యంగా ఆదివాసీలకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేసారు, తునికాకు పెట్టుబడి ఖర్చు లేని సహజమైన సంపదని దీనిని సేకరించడానికి కార్మికులు పడే కష్టం అంతా ఇంతా కాదని,ఒక్కోసారి ప్రాణాలు కోల్పోతున్నారని,తునికాకు సేకరణకు ప్రాధాన్యత ఇచ్చి ప్రభుత్వం కృషి చేస్తే లక్షల మంది పేదలు ఉపాధి పొందుతారని, దీనికి ప్రభుత్వానికి పైసా ఖర్చు వుండదని అయితే ప్రభుత్వం వేలం పాటలు సకాలంలో నిర్వహించి నడిపించడంలో విఫలం అవుతుందన్నారు వేలం కాని వాటిని ప్రభుత్వం నడిపించి ఆదివాసీ లకు ఉపాధి



కల్పించాలన్నారు కనుక ప్రభుత్వం తగిన ప్రాధాన్యతనిచ్చి 2024 తునికాకు సీజన్ మడిపించాని పెరిగే ధరలు,పడే కష్టం దృష్టిలో ఉంచుకుని 50 ఆకుల కట్టకు రూ 5/-ధర నిర్ణయించాలని,వేలం పాటలు కాని యూనిట్లను ప్రభుత్వమే నడిపించి పేదలకు ఉపాధి కల్పించాలని ఏజెన్సీ ప్రాంతంలో అవసరమైన ప్రాంతాల్లో ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు కొత్తగూడెం, భద్రాచలం వంటి ప్రాంతాల్లో బీడీ కంపెనీలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో పార్టీ ములకలపల్లి మండల కార్యదర్శి కొర్సా రామకృష్ణ, మండల కమిటీ సభ్యులు యర్రగొర్ల రామారావు, నకిరకంటి నాగేశ్వరరావు, ఓరుగంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### భారతీయ జనతా పార్టీ జమ్మికుంట పట్టణ శాఖ

## ఆధ్వర్యంలో ఈరోజు తాహిసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది

ప్రజాగొంతుక/హుజురాబాద్/జమ్మికుంట

బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ మాట్లాడుతూ రైతులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు ఆశించిన స్థాయిలో గిట్టుబాటు ధర లభించడం లేదు. కొన్ని చోట్ల సరైన సమయంలో సాగు నీరు వదలకపోవడంతో పంటలు ఎండిపోయాయి. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో పంట నష్టం జరిగింది. పంట నష్టం అంచనా వేసి ఎకరాకు రూ.10 వేలు అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇంతవరకు పరిహారం అందలేదు. వెంటనే పరిహారం అందించి రైతులకు ఉపశమనం కలిగించాలని ఒక్కో ఎకరాకు రూ.20 నుండి రూ.30 వేల వరకు పెట్టుబడి ఖర్చులవుతున్నందున ప్రభుత్వం ప్రకటించిన రూ.10 వేల పరిహారం రైతులకు ఏమాత్రం సరిపోదు. కాబట్టి పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని కోరుతున్నాం.

అట్లాగే యాసంగి సీజన్ వడ్ల కొనుగోళ్లు ప్రారంభమైనందున తక్షణమే పూర్తి స్థాయిలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతోపాటు క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటించాలి. ఇతర పంటలకు సైతం బోనస్ అందించాలి. ప్రతి ఏటా తాలు, తేమ, తరుగు పేరుతో క్వింటాలుకు 4 నుండి 6 కిలోల చొప్పున రైతులు నష్టపోతున్నారు. మిల్లర్లతో సంబంధం లేకుండా వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినందున వెంటనే ఆ మేరకు కొనుగోళ్లు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని విజప్తి చేస్తున్నాం..అట్లాగే కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ రైతు భరోసా కింద రైతులతోపాటు కౌలు రైతులుకు ఎకరాకు రూ.15 వేలు, భూమి లేని వ్యవసాయ కూలీలలకు రూ.12 వేలు ఇవ్వాలి. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీని తక్షణమే అమలు చేయాలి. మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకానక్ని వ్యవసాయ పంటలకు



అనుసంధానం చేయాలి. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు కమిషన్ ను ఏర్పాటు చేయాలి. సమగ్ర పంటల బీమాన అమలు చేసి రైతులతోపాటు రైతు కూలీలు, భూమిలేని రైతులకు సైతం బీమా పథకాన్ని వర్తింపజేయాలి. కొత్త సాగు విధానంతోపాటు పంటల సమగ్ర ప్రణాళికను విడుదల చేయాలి. పై అంశాలను జిల్లా కలెక్టర్, ముఖ్యమంత్రి ద్రుష్టికి తీసుకెళ్లి తక్షణమే అమలయ్యేలా చూడాలని, కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని మనవి. ఈ కార్యక్రమంలో జీడి మల్లేష్, ఆకుల రాజేందర్, పల్లపు రవి, ఠాగూర్ రాజేష్, కైలాష్ కోటి గణేష్, మోతే స్వామి, ఇటుకల సరూప, తుడి రవిచంద్ర రెడ్డి, బల్సుకురి రాజేష్, ఠాగూర్ రాకేష్, మోడెం రాజు, బూరుగుపల్లి రామ్, కేశ సరూప, తదితరులు పాల్గొన్నారు

## గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన టిపిసిసి

# అధికార ప్రతినిధి చైర్మన్ కల్లుగీత సెల్ డిపార్ట్మెంట్ గౌరవ శ్రీ కేశం నాగరాజు గౌడ్.






జిల్లా నారాయణపేటప్రజా గొంతుక ప్రతినిధి //మక్తల్//మక్తల్ నియోజకవర్గ

అమరచింత యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీరామ్ నరేష్ యాదవ్ గారి నూతన గృహప్రవేశానికి హాజరై విందులో పాల్గొన్న

టి పి సి సి అధికార ప్రతినిధి పి సి సి చైర్మన్ కల్లుగీత సెల్ డిపార్ట్మెంట్

గౌ" శ్రీ" కేశం నాగరాజు గౌడ్ గారు పాల్గొన్నారుఈ కార్యక్రమంలో

వనపర్తి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి"అయూబ్ ఖాన్ గారు" మక్తల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తులసి రాజ్ యాదవ్ గారు ఆత్మకూరు మండల మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు యం డి రహమతుల్లా గారు అమరచింత బీసీ సెల్ మండల అధ్యక్షులు పోషి గారి విష్ణు గారు ఎస్టీ సెల్ అధ్యక్షులు హనుమంత్ నగర్ అమరచింత టౌన్ కార్యదర్శి నాగు నాయక్ గారు కిసాన్ సెల్ అమరచింత మండల అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి గారు ఆత్మకూర్ టౌన్ యూత్ అధ్యక్షులు యం డి రఫీ గారు యూత్ కాంగ్రెస్ మక్తల్ ఏవైసీ సెక్రెటరీ" గడ్డం శ్రీకాంత్ గారు యూత్ కాంగ్రెస్ ఆత్మకూరు టౌన్ అధ్యక్షుడు సంగేపాగా వంశీ గారు వీరేష్ గౌడ్ గారు అమరచింత కాంగ్రెస్ నాయకులు చిరంజీవి గారు మరియు బంధుమిత్రులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో రెండు ఎంపీ సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుంది

**ఉమ్మడి జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా గొంతుక ప్రతినిధి



ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రెండు పార్లమెంట్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోబోతున్నదని ఉమ్మడి జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు ఆయన భువనగిరి జిల్లా కేంద్రంలో సోమవారం.విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో ఉద్యమకారులను గుర్తించనందునే గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టామని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులను గుర్తించి మేనిఫెస్టోలో పెట్టడం కాంగ్రెస్ పార్టీకి ఉద్యమకారుల ఫోరం పూర్తిగా మద్దతు ఇస్తూ ఉమ్మడి జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకోవడానికి ఉద్యమకారుల ఫోరం నాయకులు కష్టపడి గెలిపించి కాంగ్రెస్ పార్టీకి ఇస్తామని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కూడా వెంటనే నెరవేర్చాలని 250 గజాల ప్లాటుతోపాటు 25 వేల రూపాయల పెన్షన్ అందించాలని ఆయన అన్నారు జార?ండ్ రాష్ట్రంలో అక్కడి ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి. పెన్షన్ ఇస్తున్నదని అనేక రాయితీలతో ఉద్యమకారులకు సంక్షేమ పలాలు అందిస్తున్నదని ఆయన గుర్తు చేశారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్నా ఎమ్మెల్యే.



**అన్న అంటే నేను వున్నా అంటూ**

**ప్రజల గుండెల్లో కొలువుదీరిన మన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**

జిల్లా నారాయణ పేట ప్రజా గొంతుక ప్రతినిధి //మక్తల్//

ఎక్కడ అయిన ఎప్పుడు అయిన ఏ కార్యక్రమం ఉన్న 24.గంటలు ప్రజలో వుంటు పలు కార్యక్రమలు జయప్రదం చేస్తు మన మక్తల్ ఎమ్మెల్యే.మక్తల్ నియోజకవర్గం వనాయికుంట గ్రామంలో నర్సింహులు కుమారుడి, మాగనూర్ మండలం ఒబ్లపుర్ గ్రామంలో హిందూపూర్ లింగప్ప కుమారుడి వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మక్తల్ ఎమ్మెల్యే గౌ శ్రీ వాకిటి శ్రీహరి గారు, కాంగ్రెస్ పార్టీ మక్తల్ మండల అధ్యక్షులు గణేష్ కుమార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏ రవికుమార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నవోదయ విద్యాలయంలో సీటు సాధించిన రాయికల్ కృష్ణవేణి విద్యార్థిని

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్




రాయికల్ మండల విద్యార్థిని 20వ తారీకు జనవరి 2024 రోజున జరిగిన జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష వ్రాసి మెరుగైన ప్రతిభతో తేదీ 31/03/2024 రోజున వెలువడిన పరీక్షా ఫలితాలలో 6వ తరగతి సీటు సాధించిన విద్యార్థి వాసాల అక్షర (రాయికల్)కు పాఠశాల డైరెక్టర్ , ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## పదేండ్ల తర్వాత కేసీఆర్‌కు ప్రజలు గుర్తుకొచ్చారు

**మహిళా కాంగ్రెస్ జిల్లా నాయకురాలు గుండా లక్ష్మీ ప్రసన్న**

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



పదేండ్ల తర్వాత కేసీఆర్‌కు ప్రజలు గుర్తుకొచ్చారని, రైతుల కోసం ఆయన మొసలి కన్నీరు కారుస్తున్నారని మహిళా కాంగ్రెస్ జిల్లా నాయకురాలు గుండా లక్ష్మీ ప్రసన్న విమర్శించారు. కేసీఆర్‌ను నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్‌కు పొలం బాట పట్టాలని అర్థమైందన్నారు.

మూడు నెలలకే రాజకీయంగా పతనమయ్యాక కేసీఆర్ జనంలోకి రావాలనుకోవడం విచిత్రంగా ఉందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు రైతులు ఇబ్బందులు పడినప్పుడు పట్టించుకోని కేసీఆర్.. ఓడిపోగానే పర్యటనలు చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీకి రాని కేసీఆర్ వచ్చే ఎన్నికల్లో నష్టపోతామని రాజకీయ లబ్ధి కోసం పొలం బాట పట్టారన్నారు. నాడు పండిన పంటలు కొనకపోతే రోడ్ల మీదే ధాన్యం గింజలు మొలకెత్తిన సందర్భాలు ఉన్నాయని మహిళా కాంగ్రెస్ జిల్లా నాయకురాలు గుండా లక్ష్మీ ప్రసన్న గుర్తుచేశారు. ఇప్పటికైనా బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ నడుచుకుంటే బాగుంటుందని హితవు పలికారు. రైతులు, ప్రజలను ఆదుకునే బాధ్యతను సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు.

## బెజ్జంకి యువతికి మిస్ టీన్ టైటిల్.

ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రతినిధి




సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం తోటపల్లికి చెందిన ప్రమోద్‌రావు, సరిత దంపతుల కుమార్తె సుహానీరావు మిస్ టీన్ గెలాక్సీ పేజెంట్ యూకే టైటిల్ కైవసం చేసుకుంది.

యూకేలోని వారింగ్‌టన్ పార్ హాల్‌లో యునైటెడ్ కింగ్‌డమ్ నలుమూలల నుంచి 25 మంది యువ తులతో కలిసి పోటీపడి అన్ని విభాగాల్లో ప్రతిభ కనబర్చి దక్షిణాసియా మొదటి విజేతగా నిలిచింది.వచ్చే ఆగస్టులో యూఎస్ ఏలో జరిగే పోటీల్లో యూకే తరఫున ప్రాతినిధ్యం వహించనున్నది.

## జవహర్ నవోదయ ఫలితాలలో కృష్ణవేణి విద్యార్థుల ప్రభంజనం





ప్రజా గొంతుక న్యూస్ /షేక్ షాకిర్/నాగార్జున సాగర్ నియోజక వర్గం/హాలియా

నల్లగొండ జిల్లా అనుముల మండలం హాలియా : నిన్న వెలువడిన జవహర్ నవోచయ ఫలితాలలోస్థానిక కృష్ణవేణి హైస్కూల్లోచదువుతున్న విద్యార్థులుఎన్ యోగవర్షిని (5వ), ఎన్ దేవర్షిని (5వ) ఉత్తమ ప్రతిభకనబరిచిఎంపిక అయ్యారు ఈ సందర్భంగా కృష్ణవేణిపాఠశాల చైర్మెన్ నిమ్మల లక్ష్మారెడ్డి మాట్లాడుతూజవహర్ నవోదయ విద్యాలయానికి ఎంపికైన విద్యార్థులనుఅభినందించారు. విద్యార్థులువిజయానికితోడ్పడిన ఉపాధ్యాయులను ప్రశంసించారు. పాఠశాలలో అందించే నాణ్యమైన విద్య ద్వారావిద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించగలరు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మదర్ థెరీస్సా సేవాసదనమునందు అన్న వితరణ




ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

ఇల్లందు వాస్తవ్యులు కొత్తురు రామారావు వారి సతీమణి శ్రీలత కుమార్తె కొత్తురు లక్ష్మీ ఆకర్ష మార్చి 22వ తారీకు స్వర్గస్తులైనారు, 11వ రోజు సందర్భంగా మధిరలోని మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం నందు లక్ష్మీ ఆకర్ష జ్ఞాపకార్థము చేసుకుంటూ అన్న వితరణ చేసినారు.

లక్ష్మీ ఆకర్ష మీ పవిత్ర ఆత్మకు విశ్రాంతి కలగాలని మానసిక దివ్యాంగ పిల్లల తరఫున దేవుని ప్రార్థిస్తున్నాము, కొత్తురు రామారావు కి శ్రీలత కి మరియు లక్ష్మీ ఆకర్ష సోదరి శ్రీజ కి మా, మానసిక దివ్యాంగ పిల్లల తరఫున ప్రగాఢ సానుభూతి తెలుపుతూ,వారికి ఎంతోధైర్యమును ఇవ్వాలని దేవుని ప్రార్థిస్తున్నాము. కొత్తురు రామారావు శ్రీలత శ్రీజ కీర్తిశేషులు లక్ష్మీ ఆకర్ష 11వ రోజు సందర్భంగా మదర్ థెరిస్సా సేవా సదనము మానసిక దివ్యాంగ పిల్లలకు అన్న వితరణ చేసినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు. మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యంగుల పునరావాస కేంద్రము, మధిర. 8328226423.

## ఉచిత కంటి పరీక్ష సేవ కార్యక్రమం మక్తల్.




జిల్లా నారాయణపేటప్రజా గొంతుక ప్రతినిధి:-//మక్తల్//

కంటి పరీక్ష శిబిరంగౌరవ లైన్స్ సభ్యులు

ఏప్రిల్ మూడవ తేదీ 03-04-2024 బుధవార నాడులి ఉదయము 9 గంటలకు లైన్ సేవా భవన్ నందు అధ్యక్షులు

లైన్ బి అంబాదాసు రావు అధ్యక్షతన

లైన్ అనుగొండ శ్రీనివాసులు

డిస్టిక్ విజన్ చైర్మన్ గారి ఆధ్వర్యంలో,

ఉచిత కంటి చికిత్స శిబిరం ఏర్పాటు చేయబడినది.

ఇట్టి శిబిరంలో అర్హులైన వారికి రామ్ రెడ్డి లైన్స్ కంటి దవాఖాన

ఏనుగొండ మహబూబ్నగర్ కు తీసుకెళ్లి ఉచిత ఆపరేషన్ చేయబడును.

ఉచిత కంటి పరీక్షకు వచ్చేవారి వయస్సు 50 సంవత్సరాలు పైబడి ఉండాలి వచ్చేముందు రేషన్ కార్డు, ఓటర్ ఐడి కార్డు, మరియు ఆధార్ కార్డు మూడింటి జిరాక్స్ ప్రతి తమ వెంబడి తీసుకురావలసిందిగా తెలియజేయుచున్నాము.

ఇట్టి సేవా కార్యక్రమానికి లైన్ సభ్యులు తమకు సంబంధించిన వ్యక్తులకు మరియు వివిధ గ్రూపులకు వాట్సఅప్ ద్వారా సమాచారాన్ని అని గ్రూప్ లో పంపాలని తెలియపరిచారు. సేవా కార్యక్రమానికి సకాలంలో విచ్చేసి జయప్రదం చేయగలరని

ఓ ప్రకటన ద్వార అధ్యక్షులు తెలిపారు. 9440656407డిస్ట్రిక్ట్ విజన్ చైర్మన్ 9440297998 కార్యదర్శి 9908234175కోశాధికారి 9985170117.

## మాగనూరు మండలం కోల్పూర్ గ్రామంలో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో చలివేంద్రం.



జిల్లా నారాయణపేటప్రజా గొంతుక ప్రతినిధి //మక్తల్//

మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

సోమవారం ఉదయం 7 గంటల 30 నిమిషాలకు కోల్పూర్ గ్రామపంచాయతీ ఆవరణలో మహాత్మ జ్యోతిబాపూలే బస్టాండ్ దగ్గర మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో "చలివేంద్రం" ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో

మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహ కమిటీ వ్యవస్థాపకులు %ఖఎ% నరసింహ మాట్లాడుతూ ఈ చలివేంద్రాన్ని కోల్పూర్ గ్రామ ప్రజలు మరియు ఇతర గ్రామ ప్రజలు ప్రయాణికులు పెద్దలు చిన్నలు వినియోగించుకోగలరని కోరడం జరిగింది

ప్రతి సంవత్సరం వేసవికాలాలలో నీటి ఎద్దడిని గమనించిన మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహ కమిటీ వ్యవస్థాపకులు మరియు నాయకులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి అందరి దాహం తీర్చాలని కమిటీ నిర్ణయం తీసుకోవడంతో ఈరోజు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ చలివేంద్రాన్ని గ్రామ పెద్దల సమక్షంలో రుబ్బెన కటింగ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహ కమిటీ వ్యవస్థాపకులు కమిటీ నాయకులు గ్రామ పెద్దలు విద్యార్థిని విద్యార్థినిలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెవి నరసింహ పుంజనూరు నడిపి బాలప్ప పుట్టి తాయప్ప బంగి రాకేష్ కె.వి గణేష్ పరమం దొడ్డి రాము

## వడదెబ్బకు సొమ్మసిల్లి పడిపోయిన వృద్ధురాలు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు



తెలంగాణ వ్యాప్తంగా అధిక ఉష్ణోగ్రతతో ఉక్కిరిబిక్కిరి అవుతుండగా మధిర పట్టణంలో అంబేద్కర్ సెంటర్ వద్ద గుర్తుతెలియని వృద్ధురాలు ఒక ఇంటి ముందు సొమ్మసిల్లి పడిపోగా చుట్టుపక్కల వారు చూసి తగు సపరియలు చేసి ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం వారికి మధిర టౌన్ పోలీస్ వారికి తెలియజేయగా డాక్టర్ దోర్నాల రామకృష్ణ జ్యోతి సుదర్శన్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని వృద్ధురాలికి వైద్య చికిత్సలు అందించి ఆర్కే ఫౌండేషన్ అనాథ ఆశ్రమానికి తరలించడం జరిగింది. దయచేసి వృద్ధురాలి సమాచారం తెలిసినవారు మధిర టౌన్ పోలీస్ వారికి గాని ఆర్కే ఫౌండేషన్ వారికి కానీ తెలియపరచగలరు.7702649709.

## షేర్ ఖాన్ పల్లి గ్రామంలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవులరాజి రెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ ఏప్రిల్ 01

హత్నూర మండలం షేరా?న్ పల్లి గ్రామంలో ముస్లిం సోదర భవనానికి ప్రతికైన పవిత్రమైన హిందూ ముస్లిం సోదర భావానికి రంజాన్ మాసం సందర్భంగా శేర్కన్ పల్లి గ్రామంలో మసీదులో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహమ్మద్ హుస్సేన్ బాబా ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ముఖ్యఅతిథిగా పాల్గొన నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి అలాగె ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు చేసి ఉపవాస దీక్షలు విరమించారు. ఈ కార్యక్రమంలో. మమ్మద్ హుస్సేన్ బాబా. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ హకీమ్. ఉస్మాన్ . సత్తార్ . రహీమ్. హత్నూర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్రిష్ణ. కరుణాకర్ రెడ్డి. మాజీ జెడ్పిటిసి పల్లె జయశ్రీ. మరియు ముస్లిం సోదరులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## రైతాంగాన్ని, ప్రభుత్వం ఆదుకోవాలి..



**కోహెడ తహిసిల్దార్ కి, బిజెపి మండలశాఖ వినతి**
**కోహెడ ఏప్రిల్.01 (ప్రజా గొంతుక):-**

కాంగ్రెస్ అధికారంలోకి వస్తె, రైతులకు 2.లక్షల రుణమాఫీ, రైతుకు కౌలు రైతులకు ఎకరాకు 15.వేల ఇందిరమ్మ రైతు భరోసా, అలాగే భూమిలేని వ్యవసాయ కూలీలకు 12.వేలు, పంట నష్టపోతే పంటనష్టపరిహారం, పంట కొనుగోలులో క్వింటాలుకు 500.బోనస్ లు ఇస్తామని, హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం.. 100 రోజులు గడుస్తున్నా ఇప్పటికీ వాటి ఉసే కనపడటం లేదనీ, వెంటనే హామీలు అమలు చేయాలని బిజెపి కోహెడ మండలశాఖ నేతృత్వంలో.. సోమవారం కోహెడ తహిసిల్దార్ కి, బిజెపి శ్రేణులతో మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం వినతి పత్రం అందజేశారు. బిజెపి జాతీయ ప్రధానకార్యదర్శి ఎంపీ బండి సంజయ్ ఆదేశాల మేరకు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని, మండలాల కేంద్రాల్లోని తహిసిల్దార్లకు రైతుల సమస్యలపై వినతి పత్రాలు అందజేసినట్లు బిజెపి శ్రేణులు తెలిపారు. భూగర్భ జలాలు అడుగంటుకపోయి, సాగు నీరు అందక పంటలు ఎండిపోయాయి ఇటివల కురిసిన వర్షాలతో పంట నష్టం జరిగింది. ఎకరాకు 10.వేలు అందిస్తామని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, పరిహారం చెల్లించలేదని, ఎకరాకు 20.నుండి 30.వేల వరకు పెట్టుబడి ఖర్చులు అవుతున్నందున ప్రభుత్వం ప్రకటించిన 10.వేలకు బదులుగా 25 వేల చొప్పున పరిహారం చెల్లించాలని కోరారు. యాసంగి సీజన్ వడ్ల కొనుగోళ్లు ప్రారంభైనందున ప్రతియేటా తాలు తేమ తరుగు పేరుతో 4.నుండి 6.కిలోల చొప్పున రైతులు నష్టపోతున్నారు. మిల్లర్లతో సంబంధం లేకుండా వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, చెప్పిన కాంగ్రెస్ పార్టీ నేడు ప్రభుత్వంలో మిరే ఉన్నారు, కాబట్టి మాట నిలుపుకోవాలన్నారు. ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయ పంటలకు అనుసంధానం చేయాలి, ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు రైతు కమిషన్ ఏర్పాట్లు, అలాగే సమగ్ర పంటల బిమాను అమలు చేసి రైతులతో పాటుగా రైతు కూలీలు భూమిలేని రైతులకు సైతం బీమా పథకాన్ని అమలు చేయాలని కొత్త సాగు విధానంతో పాటుగా పంటల సమగ్ర ప్రణాలికను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## పెరుగుతున్న ధరలకుఅనుగుణంగా మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచాలి

**బెజవాడ రవిబాబు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు.**

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు





నిత్యావసర వస్తువుల ధరలు రోజు రోజుకు పెరుతున్నాయి కానీ మున్సిపల్ కార్మికుల వేతనాలు మాత్రం అంతంత మాత్రంగానే ఉన్నాయి కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలని పనికి భద్రత కల్పించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ మరియు ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మధిర మార్కెట్ యార్డులో ఎర్పాటు చేసిన పురపాలక సంఘం మధిర మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశానికి బెజవాడ రవిబాబు, మంద వెంకటేశ్వర్లు హజరై కార్మికులనుద్దేశించి మాట్లాడుతూ. మున్సిపల్ రంగంలో ప్రాణాలకు తెగించి ప్రభుత్వ సూచనలు పాటిస్తు ప్రజల ప్రాణాలే లక్ష్యంగా శక్తి వంచన లేకుండా ఎండనక వాననక దుమ్ము ధూళి వ్యర్ధ పదార్ధాలను తొలగిస్తు అనారోగ్యాల పాలవుతున్న పారిశుధ్య కార్మికులను ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని విమర్శించారు. మున్సిపల్ కార్మికులకు ఇచ్చేది అతితక్కువ వేతనాలు వాటితో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మిక కుటుంబాలు బ్రతుకు భారమై అప్పుల పాలవుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న కార్మిక సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఇయస్ఐ గుర్తింపు కార్డులు అందించి,రక్షణ పరికరాలు, యూనిఫాం, కార్మికులకు సేఫ్టీ కోసం యాప్రాన్లు విధిగా అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు చటారి నాంగేంద్రం, పుల్లూరి నరేష్, గద్దల శ్రీకాంత్, చటారి కుమార్, ఎంద్రవల్లి చిన్న, చిలివేరు సురేష్, గడ్డం మారతమ్మ, రుద్రారపు నాగమ్మ, గద్దల కుమారి, ఆర్. మారతమ్మ, జి. లక్ష్మి, కనకపుడి అనూ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

ప్రజా గొంతుక న్యూస్/ షేక్ షాకిర్/ నల్లగొండ

నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో బి.ఆ ర్ యస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంత కండ్ల జగదీష్ రెడ్డి ,నల్లగొండ పార్లమెంట్ బి.ఆర్.యస్ పార్టీ అభ్యర్ధి కంచర్ల కృష్ణారెడ్డి తో కలిసి పాల్గొన్న.నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఈ సమావేశంలో రాజ్య సభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్,బి.ఆర్.యస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీందర్ కుమార్ నాయక్,మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి,నల్లమోతు భాస్కర్ రావు,గాదరి కిషోర్, బొల్లం మల్లయ్య యాదవ్,నోముల భగత్, తిప్పన విజయ సింహ రెడ్డి,మాజీ అబ్కాబ్ చైర్మెన్ యడవల్లి విజయేందర్







రెడ్డి,మాజీ కార్పొరేషన్ చైర్మన్లు,పార్టీ నేతలు, నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మీడియా సమావేశం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఐటి: పరిశ్రమల మంత్రి

## - దుద్దిళ్ల శ్రీధర్ బాబు

ప్రజా గొంతుక/గోదావరిఖని ప్రతినిధి

రైతుల పేరిట ప్రతిపక్షాలు రాజకీయాలు చేయొద్దు,ప్రకృతి వైపరీత్యం వల్ల రాష్ట్రంలో కొంత పంట నష్టం జరిగితే పార్లమెంటు ఎన్నికల్లో లబ్ది పొందేందుకు బిఆర్ఎస్ రాజకీయం చేయడం సిగ్గుచేటు,అధికారంలో ఉన్న పది సంవత్సరాలపాటు రైతుల ను పట్టించుకోని కేసీఆర్ ఎంపీ సీట్ల కోసం దొంగ కన్నీరు కారుస్తున్నారూ,కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుంది,టేలండ్ ప్రాంత రైతులు పంట నష్టపోకుండా ఉండేందుకు తమ ఎమ్మెల్యేలు కృషి చేస్తున్నారు,కాళేశ్వరం ప్రాజెక్టుతో మంథని ప్రాంతానికి చుక్క నీరు కూడా రాలేదు,

మూడు పిల్లర్లు కుంగిపోయి ప్రాజెక్టు ఉనికికి ప్రమాదం ఏర్పడిందని ఈ పాపం గత ప్రభుత్వానిది కాదా అని ప్రశ్నించారు,రాష్ట్రంలో విద్యుత్ కొరత లేకుండా ఉండేందుకు గత ప్రభుత్వం ఫిబ్రవరి, మార్చ్ మాసాల్లో వినియోగించిన కరెంట్ కంటే ఎనిమిది శాతం అధికంగా కరెంటు కొనుగోలు చేసి మరీ సరఫరా చేస్తున్నాం,రాష్ట్రంలో ఎటువంటి విద్యుత్ కొరతలు లేవని, ప్రతిపక్షాలు అసత్యపు ప్రచారాలు చేస్తున్నాయని ప్రజలు నమ్మే పరిస్థితి లో లేరు,200 యూనిట్ల లోపు విద్యుత్ వాడుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి జీరో బిల్లు అందిస్తున్నాం,200 యూనిట్ల లోపు విద్యుత్ వాడుకున్న వినియోగదారులు బిల్లులు కట్టాల్సిన అవసరం లేదు,ప్రకృతి వైపరీత్యం వల్ల కొంత పంట నష్టం జరిగిందని, నిజంగా పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుంది,ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తమ ప్రభుత్వం పక్కాగా అమలు చేస్తుంది,ఉచిత బస్సు ప్రయాణంలో భాగంగా



ఇప్పటికే 35 కోట్ల ఫ్రీ టికెట్లు జారీ చేశాం,500 రూపాయలకే సిలిండర్ అందిస్తున్నాం,ఆరోగ్యశ్రీని 10 లక్షల రూపాయలకు పెంచాం,పెద్దపెల్లి జిల్లాలో 15 కోట్ల రూపాయల వైద్య సేవలను ప్రజలు వినియోగించుకున్నారు,ఎన్నికల తర్వాత పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెడతామని ఆరు గ్యారెంటీలో ప్రతి పథకానికి పూర్తిస్థాయిలో నిధులు కేటాయిస్తాం,ఐదు సంవత్సరాలలోపు ప్రతిపాక రిజర్వాయర్ను పూర్తి చేస్తాం,ఫోన్ టాపింగ్ అతిపెద్ద నేరమని, చట్టానికి ఎవరూ అతీతులు కారని తప్పు చేసిన వారు శిక్ష అనుభవించక తప్పదు,మేము ఆరోపిస్తే కాంగ్రెస్ ఆరోపిస్తుందని గగ్గోలు పెడతారని, కానీ బారాస పార్లమెంటు అభ్యర్థి కడియం కావ్య లిక్కర్ స్కాం ఫోన్ టాపింగ్ ఇతర అవినీతి ఆరోపణలపై ప్రజలకు జవాబు చెప్పలేకపోతున్నామని పోటీ నుండి తప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి




ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

మునుగొడు ఎమ్మెల్యే కోమటిరెడ్డిరాజగోపాల్ రెడ్డి మునుగొడు నీయోజకవర్గంలో సోమవారంనాడు వివిద కార్యక్రమలలో పాల్గొన్నారు.మునుగొడు మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుకఎల్లమ్మ గార్డెన్ మరియు ఫంక్షన్ హెూల్ ప్రారంబోత్సవ కార్యక్రమములో పాల్గొన్నారు.చండ్షుర్ మండలం కోటయ్యగూడంలో అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్యారు. చౌటుప్పల్ లో ఉత్సాహంగా జరిగిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్స్ విజేతలకు బహుమతుల పంపింణి కార్యక్రమంలో పాల్గొని బహుమతులు అందించి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తోపాటు పెద్ద సఖ్యలో కాంగ్రెస్ నేతలు,అభిమానులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు



మధిర పట్టణంలో అందరి సుపరిచితులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కరెంట్ కోటయ్యగా పేరొందిన ఎలక్ట్రిషన్ రెంటపల్లి కోటయ్య అనారోగ్యం కారణంతో మృతి చెందడం జరిగింది వారి పార్ధివ దేహానికి మధిర పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

మధిర మున్సిపాలిటీ కౌన్సిలర్ కోనధని కుమార్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాటి బండ్ల సత్యంబాబు, నిడమనూరి వంశీకృష్ణ, దుంప వెంకటేశ్వర రెడ్డి, షేక్ జహంగీర్, బుల్లెద్దు రాజేంద్ర, ఆదిమూలం శ్రీనివాసరావు,రామారావు సిద్ధంశెట్టి సందీప్ మొదలగువారు నివాళులు అర్పించారు.

## రాజ్యాంగాన్ని మార్చాలన్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండబెడదాం.ఎడెల్లి గణపతి



ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

మన భారత రాజ్యాంగాన్ని బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందిస్తే నేడు అధికారంలో ఉన్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నించడం హేయమైన చర్య అని వెంటనే తమ ఆలోచన విధానాన్ని మార్చుకోవాలని జాతీయ మహానాడు జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు గణపతి రాష్ట్ర నాయకులుతడికల లాలయ్య అన్నారు.మండల కేంద్రంలోని చర్ల ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ.జాతీయ మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు అద్దంకి దయాకర్ నేతృత్వంలో రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా రాజ్యాంగ రక్షణ యాత్ర నేటి నుంచి ఏప్రిల్ 8 వరకు జరగబోవు యాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.అనంతరం మాట్లాడుతూ

కేంద్రంలో మూడోసారి బిజెపి ప్రభుత్వం అధికారుల్లోకి వస్తే రాజ్యాంగంలోని మౌలికసూత్రాల పునాదులు ధ్వంసం అవుతాయని అందుకోసమేజాతీయమాల మహానాడు ఆధ్వర్యంలోజరుగుతున్న రాజ్యాంగ రక్షణ యాత్ర రాష్ట్రవ్యాప్తం పర్యటనలో భాగంగా ఈ నెల4.న జిల్లా కేంద్రం కొత్తగూడెం చేరుకుంటుందని అట్టి యాత్రలో వేలాదిమంది బాల సోదరులు పాల్గొనాలని తిరిగి రాజ్యాంగ రక్షణ యాత్ర ముగింపుసభ ఈనెల 8న తారీఖున హైదరాబాదులో ఉంటుందని వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు అధ్యక్షులు మోతుకూరి ప్రభాకర్ రావు,మండల అధ్యక్షుడు రంజా రాజా కారంపూడి సాల్మన్ రాజు,తోట మల్ల వరప్రసాద్, కొంగూరి సత్యనారాయణ, తోట మల్ల కృష్ణారావు,ఇర్పా ప్రభుదాసు, తోటమల్ల విజయ రావు,నిట్ట ఆబ్బులు, రుంజా సుమన్,కర్రి సంతోష్,ఏనుటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని మార్చాలన్న కేంద్ర ప్రభుత్వ

# వైఖరిని ఎండబెడదాం.ఎడెల్లి గణపతి

ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

మన భారత రాజ్యాంగాన్ని బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందిస్తే నేడు అధికారంలో ఉన్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నించడం హేయమైన చర్య అని వెంటనే తమ ఆలోచన విధానాన్ని మార్చుకోవాలని జాతీయ మహానాడు జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు గణపతి రాష్ట్ర నాయకులుతడికల లాలయ్య అన్నారు.మండల కేంద్రంలోని చర్ల ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ.జాతీయ మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు అద్దంకి దయాకర్ నేతృత్వంలో రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా రాజ్యాంగ రక్షణ యాత్ర నేటి నుంచి ఏప్రిల్ 8 వరకు జరగబోవు యాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.అనంతరం మాట్లాడుతూ

కేంద్రంలో మూడోసారి బిజెపి ప్రభుత్వం అధికారుల్లోకి వస్తే రాజ్యాంగంలోని మౌలికసూత్రాల పునాదులు ధ్వంసం అవుతాయని అందుకోసమేజాతీయమాల మహానాడు ఆధ్వర్యంలోజరుగుతున్న రాజ్యాంగ రక్షణ యాత్ర రాష్ట్రవ్యాప్తం పర్యటనలో భాగంగా ఈ నెల4.న జిల్లా కేంద్రం కొత్తగూడెం చేరుకుంటుందని అట్టి యాత్రలో వేలాదిమంది బాల సోదరులు పాల్గొనాలని తిరిగి రాజ్యాంగ రక్షణ యాత్ర ముగింపుసభ ఈనెల 8న తారీఖున హైదరాబాదులో ఉంటుందని వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు అధ్యక్షులు మోతుకూరి ప్రభాకర్ రావు,మండల అధ్యక్షుడు రంజా రాజా కారంపూడి సాల్మన్ రాజు,తోట మల్ల వరప్రసాద్, కొంగూరి సత్యనారాయణ, తోట



మల్ల కృష్ణారావు,ఇర్పా ప్రభుదాసు, తోటమల్ల విజయ రావు,నిట్ట ఆబ్బులు, రుంజా సుమన్,కర్రి సంతోష్,ఏనుటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వివిద కార్యక్రమాలలో పాల్గొన్నా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి




ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

మునుగొడు ఎమ్మెల్యే కోమటిరెడ్డిరాజగోపాల్ రెడ్డి మునుగొడు నీయోజకవర్గంలో సోమవారంనాడు వివిద కార్యక్రమలలో పాల్గొన్నారు.మునుగొడు మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుకఎల్లమ్మ గార్డెన్ మరియు ఫంక్షన్ హెూల్ ప్రారంభోత్సవ కార్యక్రమములో పాల్గొన్నారు.చండ్యూర్ మండలం కోటయ్యగూడంలో అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్యారు. చౌటుప్పల్ లో ఉత్సాహంగా జరిగిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్స్ విజేతలకు బహుమతుల పంపింణి కార్యక్రమంలో పాల్గొని బహుమతులు అందించి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తోపాటు పెద్ద సఖ్యలో కాంగ్రెస్ నేతలు,అభిమానులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

మధిర పట్టణంలో అందరి సుపరిచితులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కరెంట్ కోటయ్యగా పేరొందిన ఎలక్ట్రిషన్ రెంటపల్లి కోటయ్య అనారోగ్యం కారణంతో మృతి చెందడం జరిగింది వారి పార్థివ దేహానికి మధిర పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

మధిర మున్సిపాలిటీ కౌన్సిలర్ కోనధని కుమార్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాటి బండ్ల సత్యంబాబు, నిడమనూరి వంశీకృష్ణ, దుంప వెంకటేశ్వర రెడ్డి, షేక్ జహంగీర్, బుల్లెద్దు రాజేంద్ర, ఆదిమూలం శ్రీనివాసరావు,రామారావు సిద్ధంశెట్టి సందీప్ మొదలగువారు నివాళులు అర్పించారు.

# పెరుగుతున్న ధరలకుఅనుగుణంగా మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచాలి

బెజవాడ రవిబాబు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు.
ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు





నిత్యావసర వస్తువుల ధరలు రోజు రోజుకు పెరుతున్నాయి కానీ మున్సిపల్ కార్మికుల వేతనాలు మాత్రం అంతంత మాత్రంగానే ఉన్నాయి కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలని పనికి భద్రత కల్పించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ మరియు ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మధిర మార్కెట్ యార్డులో ఎర్పాటు చేసిన పురపాలక సంఘం మధిర మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశానికి బెజవాడ రవిబాబు, మంద వెంకటేశ్వర్లు హజరై కార్మికులనుద్దేశించి మాట్లాడుతూ. మున్సిపల్ రంగంలో ప్రాణాలకు తెగించి ప్రభుత్వ సూచనలు పాటిస్తు ప్రజల ప్రాణాలే లక్ష్యంగా శక్తి వంచన లేకుండా ఎండనక వాననక దుమ్ము ధూళి వ్యర్ధ పదార్థాలను తొలగిస్తు అనారోగ్యాల పాలవుతున్న పారిశుద్ధ్య కార్మికులను ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని విమర్శించారు. మున్సిపల్ కార్మికులకు ఇచ్చేది అతితక్కువ వేతనాలు వాటితో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మిక కుటుంబాలు బ్రతుకు భారమై అప్పుల పాలవుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న కార్మిక సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఇయస్ఐ గుర్తింపు కార్డులు అందించి,రక్షణ పరికరాలు, యూనిఫాం, కార్మికులకు సేఫ్టీ కోసం యాప్రాన్లు విధిగా అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో

ఏఐటీయూసీ మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు చటారి నాంగేంద్రం, పుల్లూరి నరేష్, గద్దల శ్రీకాంత్, చటారి కుమార్, ఎంద్రవల్లి చిన్న, చిలివేరు సురేష్, గద్దం మారతమ్మ, రుద్రారపు నాగమ్మ, గద్దల కుమారి, ఆర్. మారతమ్మ, జి. లక్ష్మి, కనకపుడి అనూ తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ మండల అధ్యక్ష,కార్యదర్శులు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీలో చేరిక



ప్రజా గొంతుక ఏప్రిల్ 1 అశ్వారావుపేట నియోజకవర్గం ప్రతినిధి గడ్డం వెంకటేష్

అశ్వరావుపేట మండల బీఎస్పీ మండల అధ్యక్ష,కార్యదర్శులు పొదిలి వెంకటేశు కేశపోయిన శివాల నాయకత్వం లో ఆరు కుటుంబాలు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కచ్చల రంగారెడ్డి మాట్లాడుతూ.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పేద ప్రజల కోసం నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తుందని,అంతిమంగా ఈ దేశంలో కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి సోషలిస్టు వ్యవస్థ నిర్మాణం చేయడానికి కృషి చేస్తుందని ఈ కృషిలో మీరు కూడా భాగస్వాములు అవ్వాలని కోరారు.ముందుగా పొదిలి వెంకటేష్ కు పార్టీ జిల్లా కార్యదర్శి తెచ్చిన రంగారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ మాస్ లైను పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఏ రాము పార్టీ జిల్లా నాయకులు గంగాల కల్లయ్య మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

## యువనాయకుడు జైపాల్ రెడ్డి గారి నూతన గృహప్రవేశ

# కార్యక్రమం లో పాల్గొన్నా డీసీసీ ప్రధాన కార్యదర్శి. పట్లోళ్ల చంద్ర శేఖర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్



నారాయణఖేడ్ నియోజకవర్గం తడ్కల్ మండలం మూర్కుంజాల్ గ్రామానికి చెందిన ఆప్తుడు యూత్ కాంగ్రెస్ నాయకులు జైపాల్ రెడ్డి గారి నూతన గృహప్రవేశం ప్రారంభం వేడుకల్లో పాల్గొన్నా పట్లోళ్ళ చంద్రశేఖర్ రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి . హాజరై రాంరెడ్డి.జైపాల్ రెడ్డి కి ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.తదనంతరం డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్ర శేఖర్ రెడ్డి గారికి రాంరెడ్డి జైపాల్ రెడ్డి పూలమాల వేసి శాలువాతో సత్కరించి గృహప్రవేశ కార్యక్రమానికి వచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నా వారు అంజిరెడ్డి పిఏస్ సిఏస్ వైస్ చేర్మెన్. విఠల్ రావ్ పాటిల్ మాజీ సర్ప%శీ%చ్.రాములు . సంగారెడ్డి రాజు యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు. సంగ్రామ్. బాబు పాటిల్ .జ్ఞానేశ్వర్ పటేల్, రాథోడ్ పర్శురామ్ ,రాథోడ్ లక్ష్మణ్, రాథోడ్ రాంకిషన్, జాదవ్ చందర్, జాదవ్ రవిందర్. మతురా జైరాం తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## అట్టహాసంగా గ్రాడ్యుయేషన్ 'డే' వేడుకలు




ప్రజా గొంతుక/గోదావరిఖని ప్రతినిధి:

స్థానిక స్పందన మోడల్ స్కూల్ లో చదువుతున్న యూకేజీ మరియు ఐదవ తరగతి విద్యార్థులకు సోమవారం కమ్యూనిటీ హాల్ లో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం అట్టహాసంగా పాఠశాల యజమాన్యం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం ఎంబీఐ బీమ్ సింగ్, టూ టౌన్ సిఐ రవీందర్ విచ్చేసి విద్యార్థిని విద్యార్థులకు పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి వినూత్న కార్యక్రమాలు చేయడం ద్వారా పిల్లల్లో మరింత ఉత్సాహం పెరుగుతుందని. చక్కటి లక్ష్యాలను సాధించేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ఈ సందర్భంగా అభినందించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రస్మా అధ్యక్షులు ఆబ్బు కేశవరెడ్డి, ప్రిన్సిపల్ రవీందర్ రావు, వనిత, సునీత, రిజ్వానా, సుధారాణి, పద్మ, ఆర్ వనిత, శీతల్ విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అధికారం పోతే కెసిఆర్ కు రైతులు గుర్తుకొచ్చారు..!

కాంగ్రెస్ పార్టీ ఓబిసి జనగామ జిల్లా వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్ యాదవ్

ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట:



తీహార్ జైల్లో ఉన్న కవితను పరామర్శిస్తేబాగుండేది అని కాంగ్రెస్ పార్టీ ఓబిసి జనగామ జిల్లా వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ పర్యటన విడ్డూరంగా ఉందని, తీహార్ జైల్లో తన కూతురు కవితను పరామర్శిస్తే బాగుంటుందని పదేళ్లు బీఆర్ఎస్ పాలనలో నష్టపోయిన రైతులను ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు . గత బిఆర్ఎస్ పాలనలో వడగండ్ల వాన పడితే వేల ఎకరాలలో రైతులు నష్టపోతే ఎకరానికి పదివేల రూపాయలు నష్టపరిహారం ఇస్తామని చెప్పి ఇచ్చిన మాట కూడా నిలబెట్టుకోలేకుండా రైతులను మోసం చేసిన ఘనత ఒక కేసీఆర్ కి దక్కుతుందని ఎద్దేవా చేశారు. హైదరాబాదులో భారీ వర్షాలకు ఇండ్లు నీడ మునిగి నష్టపోయిన బాధిత కుటుంబాలకు ఒక్క కుటుంబానికి పదివేల రూపాయలు ఇస్తానని ముఖం చాటేసిన వ్యక్తి కేసీఆర్ అని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక రైతుకు ఐదు లక్షలు ఇచ్చిన వ్యక్తి అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించాడు కెసిఆర్ కు అధికారం పోవడంతోనే రైతులు గుర్తొచ్చారా ఇప్పుడు అని అన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్ ని పోర్టల్ ద్వారా గుర్తించి బిబాధితునికి బిఅప్పగింత

గోదావరిఖని టూ టౌన్ సీఐ బి. రవీందర్

ప్రజా గొంతుక/గోదావరిఖని ప్రతినిధి




పెద్దపల్లి జిల్లా బండి విజయ్ చందర్ అనే 8ఇంక్లైన్ కాలనీ నివాసుడు తన యొక్క మొబైల్ ఫోన్ ను పోతన కాలనీ నుండి 8వ కాలనీ కు వెళ్లే దారిలో ఎక్కడో పడవేసుకుని అట్టి విషయాన్ని గోదావరిఖని టూ టౌన్ పిఎస్ లో ఫిర్యాదు చేయగా పోలీసువారు సిఈఐఆర్( %జజు×=% )పోర్టల్లో వివరాలు నమోదు చేసి ఫోన్ ని గుర్తించి ఈరోజు బాధితునికి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి.రవీందర్ ధ్వారా అందజేయనైనది. పోయిన తన 21,000/- రూపాయల విలువగల సెల్ఫోన్ను గుర్తించి అప్పగించినందుకు బాధితుడు పోలీసు వారికి కృతజ్ఞతలు తెలిపినాడు. ఈ సందర్భంగా గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఎవరైనా వారి యొక్క సెల్ ఫోన్ ను పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలు %జజు×=% పోర్టల్ లో నమోదు చేసుకోగలరని, ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని ఇట్టి అవకాశంని ప్రజలు అందరు సద్వినియోగంచేసుకోగలరని సూచించనైనది.

## భువనగిరి గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తాం

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం.



జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి మీడియాకు ప్రకటన ద్వారా తెలియ చేస్తూ ప్రకృతి వైపరీత్యం వల్ల రాష్ట్రంలో కొంత పంట నష్టం జరిగితే పార్లమెంటు ఎన్నికల్లో లబ్ది పొందేందుకు బిఆర్ఎస్ రాజకీయం చేయడం సిగ్గుచేటు అన్నారు.అధికారంలో ఉన్న పది సంవత్సరాలపాటు రైతుల ను పట్టించుకోని కేసీఆర్ ఎంపీ సీట్ల కోసం దొంగ కన్నీరు కారుస్తున్నారూ.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుంది .కాలేశ్వరం ప్రాజెక్టులో

మూడు పిల్లర్లు కుంగిపోయి ప్రాజెక్టు ఉనికికి ప్రమాదం ఏర్పడిందని ఈ పాపం గత ప్రభుత్వానిది కాదా అని ప్రశ్నించారు.రాష్ట్రంలో విద్యుత్ కొరత లేకుండా ఉండేందుకు గత ప్రభుత్వం ఫిబ్రవరి, మార్చ్ మాసాల్లో వినియోగించిన కరెంట్ కంటే ఎనిమిది శాతం అధికంగా కరెంటు కొనుగోలు చేసి మరీ సరఫరా చేస్తుంది కాంగ్రెస్ తెలంగాణ ప్రభుత్వం. రాష్ట్రంలో ఎటువంటి విద్యుత్ కొరతలు లేవని, టిఆర్ఎస్ పార్టీ నాయకులు అసత్యపు ప్రచారాలు చేస్తున్నాయని ప్రజలు నమ్మే పరిస్థితి లో లేరు అన్నారు. కెసిఆర్ కపట నాటకాలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు అని హెచ్చరించారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో 14 సీట్లు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోబోతుందని ఆశాభావం చేశారు. భువనగిరి గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా కార్యకర్తలు ,నాయకులు ముందుకు వెళ్తామని తెలియజేశారు.

## చెరువులో.. లభ్యమైన "మృతదేహం"

కోహెడ/హుస్నాబాద్ ఏప్రిల్.01 (ప్రజా గొంతుక):-



హుస్నాబాద్ పట్టణంలోని, ఎల్లమ్మ చెరువులో.. సోమవారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కలకలం రేపింది. ఉదయం వేళ చెరువు కట్ట వైపుగా నడకకు వెళ్లిన వారు, చెరువులో మృతదేహం తేలుతుండడం గమనించి, పోలీసు అధికారులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని వెలికి తీయించి, వివరాలు సేకరించారు. అక్కన్నపేట మండలం అంతకపేట గ్రామ వాసి వైద్యం సాగర్ (40) గా గుర్తించి, దర్యాప్తు చేపడుతున్నారు. మృతునికి భార్య వర్షిత, ఒక కుమార్తె హనీ(14) ఉన్నారు. మృతికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## వడదెబ్బ నుండి రక్షించుకుందాం, పోస్టర్ ఆవిష్కరించిన ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి




ప్రజాగొరుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు ఏప్రిల్ 1: సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ తో కలిసి "వడదెబ్బ నుండి రక్షించుకుందాం" అనే శీర్షిక పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని ముఖ్యంగా వృద్ధులు , గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు వడదెబ్బ బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పని ప్రదేశాలలో ఉండే కార్మికులు ప్రతి 20 నిమిషాలకు లేదా తరచూ త్రాగునీరు సేవించాలని , కార్మికులు నేరుగా సూర్యరష్మికి గురికాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. మహిళలు, వృద్ధులు అవసరం మేరకే బయటికి రావాలని వీలైనంతవరకు ఉదయం , సాయంత్రం వేళల్లో మాత్రమే పనులు చేసుకోవాలని సూచించారు.వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే 108 కి కాల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారి అల్లెం అప్పయ్య , జిల్లా పంచాయతీ అధికారి స్వరూప , ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు వితరణ





ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

మండల పరిధిలోని సీతానగరం గ్రామానికి చెందిన అగ్ని ప్రమాద బాధితులు కొప్పుల నీలం, సావిత్రి దంపతులకు పలువురు దాతలు ఆర్థిక సహాయంతో పాటుగా బియ్యం కూరగాయలు వితరణగా అందజేశారు. గతంలో దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫిజిక్స్ లెక్చరర్ గా పనిచేసిన పెయ్యల వినయ్ ఆధ్వర్యంలో వారి సన్నిహితులు, స్నేహితులు, విద్యార్థుల ఆర్థిక సహకారంతో అగ్ని ప్రమాద బాధితుల ఇంటి నిర్మాణం కొరకు సుమారు 20వేల రూపాయల విలువ చేసే రేకులు, ఐరన్, సిమెంట్ పోల్స్ బాధితులకు అందజేశారు. అదేవిధంగా మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పిలక వెంకటరమణారెడ్డి బాధితులకు 40 కేజీల బియ్యంతో పాటుగా కూరగాయలు నిత్యవసర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్ణశాల సర్పంచ్ తెల్లం వరలక్ష్మి పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ ఏర్పాట్లు:: ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

–జిల్లాలో మొదటి విడతగా 22 కేంద్రాలు ప్రారంభం.

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు ఏప్రిల్ 1: రైతులు పండించిన ధాన్యం పూర్తిస్థాయిలో కొనుగోలు చేసేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.

సోమవారం ఏటూరు నాగారం ఆకులవారి గణపురం లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి , అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్. మహేందర్ జి తో కలిసి ప్రారంభించారు.

అనంతరం ఏటూరు నాగారం మండలంలోని రైతు వేదికలో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి ధాన్యం కొనుగోలు పై శిక్షణ తరగతుల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లా వ్యాప్తంగా రైతుల నుంచి ధాన్యాన్ని సేకరించడం కోసం 144 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో సోమవారం నుంచి ములుగు 3 , వెంకటాపూర్ 3, గోవిందరా వుపేట 3, తాడ్వాయి 3, ఏటూరు నాగారం 3, మంగపేట 2, వెంకటాపురం 2 , కన్నాయి గూడెం 1, వాజేడు 1 , మండలాలలో రైతులకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.ఏప్రిల్ రెండవ వారం లో 73 , మూడవ వారం లో 49 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు.

రైతులు కష్టపడి శ్రమించి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరపై రైతుల నుండి నేరుగా కొనుగోలు చేసి డబ్బుల ను రైతుల బ్యాంకు ఖాతాలలో జమ చేయాలని అన్నారు. గ్రేడ్ ఏ రకం వరి ధాన్యానికి ప్రభుత్వం 2,203 రూపాయ లు ,



సాధారణ రకం వరి ధాన్యానికి 2,183 రూపాయల మద్దతు ధర తో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు.

ఇతర రాష్ట్రంలో పండించిన ధాన్యం మన జిల్లాలోకి రాకుండా వాజేడు మండలం పేరూరు గ్రామం లో అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేశామని మూడు షిఫ్ట్ లలో అధికారులు తనిఖీలు నిర్వహిస్తారని అన్నారు.. రైతులు కాలానుగుణంగా పంట మార్పిడి పై దృష్టి పెట్టాలని వేసవికాలంలో తక్కువ నీరుతో పండించే పంటలపై అవగాహన పెంచుకొని సాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై మేనేజర్ రాంపతి, డి ఏ వో విజయ్ చంద్ర , డి సి ఓ సర్దార్ సింగ్, గిరిజన సహకార సంస్థ మేనేజర్ దేవా, స్థానిక ఎమ్మార్వో జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏ రోజు రైతుల సమస్యలు పట్టించుకోని కేసీఆర్..!

కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ నూకల బాల్రెడ్డి

మన సాక్షి గొంతుక/ బచ్చన్నపేట మండలం

సీఎం పదవిలో ఉన్నప్పుడు ఏనాడు రైతులని పట్టించుకోని కెసిఆర్ ఈరోజు రైతులను ముందు పెట్టి రాజకీయం చేస్తున్నాడు అనికాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ నూకల బాల్

రేడ్డి అన్నారు.బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ నూకల బాల్ రేడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మీడియా తో మాట్లాడుతూజనగామ నియోజకవర్గం లో వడగండ్ల వర్షాలు పడి పంటలు నష్టపోతే నష్టపరిహారాన్ని ఇవ్వని కేసీఆర్ రైతుల పక్షపాతి అన్నట్టుగా నేను అండ ఉంటా అంటూ రావడం విడ్డూరంగా ఉందని అన్నారు. కేసీఆర్ కుంభకర్ణ నిద్ర లేచిందు%ౌా%ప్రజలను మోసం చేయడానికే నిన్న దేవరుప్పుల కి వచ్చాడు.పంటలు ఎండటానికి కారణం మీ పాపాలు కదా. ముందు చూపు లేకుండా కనీసం పరిజ్ఞానం లేకుండా ప్రాజెక్టుల పేరుతో దోపిడీకి పాల్పడి రైతులకు తీవ్ర నష్టం కలిగించటం వల్ల ఈరోజు రైతుల పంటలకు మీరు కదా కారకులు.సీఎం పదవిలో ఉండగా మీరు ఏ రోజైనా ప్రత్యక్షంగా రైతులు రైతుల సమస్యలు మరియు రైతు కూలీల సమస్యలు పరీక్షించుట కొరకు ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో పర్యటించార%ౌా%..? గత శాసనసభ ఎన్నికల్లో ప్రజలు మీ పాలనపై మరియు మీ నియంతృత్వ పోకడలకు వ్యతిరేకి ప్రజాస్వామ్య భద్రంగా తీర్పు ఇవ్వగా దాన్ని గౌరవించకుండా ప్రభుత్వాన్ని బజారుకీడుస్తానని పేర్కొనడం ఎంతవరకు సమంజసం.గత ప్రభుత్వ హయాంలో మీకు సరిపాడు మెజార్టీ ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ ప్రతిపక్ష నాయకులను బెదిరించి ప్రలోభాలకు గురి చేసి వారిని మీ పార్టీలో జాయిన్ చేసుకున్న వ్యక్తి ఈరోజు ఆ విధానాలను మాట్లాడడం సరియైన నీ విజ్ఞతకు



వదిలేస్తున్నాము. కెసిఆర్ నీకు మతిభ్రమించి మా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద మరియు మా నాయకుల మీద కోస్తున్నావు ఇప్పటికైనా నీ బుద్ధి మార్చుకోకుంటే ప్రజలు నీ పార్టీని రాష్ట్రంలో లేకుండా చేస్తారు అధికారం పోయేసరికి బాధలో భవిష్యత్తులో కటకటాలే కాల్చి వస్తుందని భయంలో యాత్రలు అనే పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ప్రజల ముందుకు వస్తున్నారు ఇది యావత్ తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు మీకు రాబోయే రోజుల్లో వారు బుద్ధి చెప్తారని తెలియజేస్తున్నాము అన్నరు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ దిడిగా రమేష్, కనకయ్య గౌడ్ , నరేష్ ,అఖిల్ మాల తదితరులు పాల్గొన్నారు.

# టీ జి పి ఏ నూతన కమిటీ ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్/ ప్రతినిధి ఇరుగు పుల్లారావు

తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ ( టీ జి పి ఏ) రాష్ట్ర కమిటీ మరియు ఖమ్మం జిల్లా కమిటీ ఆదేశాల మేరకు.ఈ రోజు నేలకొండపల్లి మండలం నూతన టీ జి పి ఏ కమిటీ ని స్థానిక పంచాయతీ కార్యాలయం నందు ఎన్నిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాఖమ్మం జిల్లా ఇంచార్జ్ కోటా లోకేష్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు వరకాల విజయ కుమారి రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ మొండితోక ఈదయ్య రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ గోవిందరాజు ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు పెద్ద పాక వెంకటేశ్వర్లు ఖమ్మం జిల్లా అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొట్ట పింజరా చిట్టిబాబు జిల్లా ఉపాధ్యక్షులు పోతుల సుదర్శన్ ముత్యాల రాజు జిల్లా జాయింట్ సెక్రెటరీ చప్పిడి అనూష వెంకట్రావు ఖమ్మం జిల్లా టీ జి పి ఏ కమిటీ సోషల్ మీడియా కన్వీనర్ మాతంగి అనిల్ కుమార్ జిల్లా కమిటీ సభ్య లు తంగిరాల నరసింహారావు , చప్పిడి వెంకట్రావు , నేలకొండపల్లి హాస్టల్ చైర్మన్ సుధాకర్ తదితరులు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ 2016 వ సంవత్సరం స్థాపించబడి ఆనాటి నుండి నేటి వరకు రాష్ట్రవ్యాప్తంగా ఎస్ సి ,ఎస్ టీ ,బి సి , మైనారిటీ గురుకులాలల భద్రత మన బాధ్యత అనే నినాదంతో మన పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు బాటలు వేస్తూ హాస్టల్లో ఉండి చదువుతున్న పిల్లల చదువులు ఆరోగ్యం భద్రత వసతులు గురించి నిరంతరం పట్టించుకుంటూ అన్ని హాస్టల్స్ తిరగడం జరుగుతుంది. గతంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సెక్రటరీగా ఉన్న కాలంలో నాణ్యమైన ఆహారంతో పాటు నైపుణ్యత గల విద్యతో వివిధ క్రీడారంగంలో చైతన్య పరుస్తూ ఎంతో ఉన్నత స్థాయికి తీసుకెళ్లిన గురుకులాలు నేడు గురుకులాలు అంటే భయపడే స్థాయికి తీసుకొస్తున్నటువంటి ఉపాధ్యాయులకు గురుకుల సెక్రటరీ కమిటీ వారికి టీ జి పి ఏ ద్వారా ప్రశ్నించే గొంతు కావాలి అని తెలియపరిచారు.

అని జిల్లా ఇంచార్జ్ కోటా లోకేష్ తెలియపరిచారు. నూతనంగా నేలకొండపల్లి మండల టీ జి పి ఏ కమిటీ అధ్యక్షులుగా

యాతాకుల శ్రీనాథ్ మండల ప్రధాన కార్యదర్శిగాభూక్య సుధాకర్ మండల ఉపాధ్యక్షులుగాచిర్రా భాగ్యమ్మ చేకూరి పుల్లయ్య మండల కోశాధికారి





మల్లెల లాలు మండల జాయింట్ సెక్రెటరీ చేకూరి జ్యోతి చిలకల లింగయ్య తదితరులతో కూడుకున్న నూతన కమిటీని అందరి అంగీకారం తో ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది.

# గోమాత సేవకులను ఉత్తమ సేవ నంది అవార్డు అందజేత

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

దక్షిణ కాశి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఉగాది పురస్కారం అందుకున్న శ్రీ ధర్మశాస్త్ర గోశాల ఫౌండేషన్ అధ్యక్షులు బండారి సూర్య గోశాల సభ్యులు .సోమవారం రోజున

పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ , లంబోదర కల్చర్ అకాడమీ సంయుక్తంగా నిర్వహించిన జాతీయ ఉగాది అవార్డుల ప్రధాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రముఖ గాయకులు ఘంటసాల , మనవడు పవన్ గంటసాల చేతుల మీదుగా జాతీయ ఉగాది నంది అవార్డు, జాతీయ ఆదియోగి అవార్డు ను అందుకున్న బండారి సూర్య. ఈ సందర్భంగా బండారి సూర్య మాట్లాడుతూ, నా ఇష్ట దైవమైన వేములవాడ రాజా రాజేశ్వర స్వామి పుణ్యక్షేత్రం నందు నంది అవార్డుని అందుకోవడం నాకు చాలా సంతోషంగా ఉందని మా ఇంటికి సాక్షాత్తు 33 వేల దేవతలు వచ్చినట్టు భావిస్తున్నానని,మేము చేస్తున్న సేవలకు తగిన గుర్తింపు రావడం నాకు చాలా సంతోషంగా ఉందని మాకు ఇన్ని రోజులుగా సహకరిస్తూ వస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో లంబోదర కల్చర్ అకాడమీ అధ్యక్షులు కళా అశోక్ , వేములవాడ ట్రస్ట్ చైర్మన్ మహేష్ , దొంపిడి శ్రీనివాస్, కళాకారులు, గోసాల ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







# కార్మిక హక్కులకై సంఘటితంగా ఉద్యమిద్దాం.

-సిఐటియు మండల కన్వీనర్ రాపోలు వీరన్న.
-భవన నిర్మాణ కార్మిక సంఘం చిట్యాల గ్రామ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

పెద్దవంగర 01 ఏప్రిల్ (ప్రజా గొంతుక )

భావన నిర్మాణ కార్మిక హక్కులను సాధించుకోవడానికి సంఘటితంగా ఉద్యమించాలని సిఐటియు పెద్ద వంగర మండల కన్వీనర్ రాపోలు వీరన్న పిలుపునిచ్చారు. సోమవారం పెద్ద వంగర మండలం చిట్యాల గ్రామంలో మండల కన్వీనర్ రాపోలు వీరన్న ఆధ్వర్యంలో చిట్యాల భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా గుంటుక కుమార్, ఉపాధ్యక్షుడిగా అనపురం మహేందర్,కార్యదర్శిగా వల్లపు వెంకన్న,కోశాధికారిగా రాపోలు సోమేశ్,సహాయ కార్యదర్శిలుగా పిట్టల రమేష్, పాక శ్రీను,పిట్టల రాములు, సభ్యులుగా నారబోయిన వెంకట నారాయణ,పులిగుజ్జ అశోక్,జెట్టి సోమన్న,పాలవెల్లి సోమేశ్,మరో 60 మంది సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకున్నట్లు కన్వీనర్ రాపోలు వీరన్న తెలిపారు.ఈ సందర్భంగా రాపోలు వీరన్న మాట్లాడుతూ అనుక్షణం కార్మికుల పక్షాన పోరాడేది సిఐటియు అని ప్రతి ఒక్కరూ భవన నిర్మాణ కార్మిక హక్కులనుసాధించుకునేందుకు సిఐటియు సమక్షంలో పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు.ఇక కార్యక్రమంలో భావన నిర్మాణ కార్మికులు అశోక్,సుధాకర్, సతీష్,సురేష్,మురళి తదితర భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.



# ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డా" కళ్లేపల్లి నరేష్ ఎన్నిక

హైదరాబాద్ ఏప్రిల్ 1(ప్రజా గొంతుక )

తెలంగాణ రాష్ట్ర ఐ ఎన్ టి యు సి కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సూర్యాపేట కు చెందిన డా "కళ్లేపల్లి నరేష్ నియమించ బడ్డారు. ఈ మేరకు హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర కార్యాలయం చైతన్యపురిలో రాష్ట్ర ఐఎన్టియుసి అధ్యక్షులు మురారీ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యల పరిష్కారం కృషి చేస్తానని తెలిపారు. ఇండియన్ నేషనల్ ట్రేడ్స్ యూనియన్ కాంగ్రెస్ కార్మికుల పక్షపాతిగా పని చేస్తుందని తెలిపారు. తనపై నమ్మకంతో తనకు ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి



తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని రంగాలలో పని చేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం వారి హక్కుల కోసం నిరంతరం పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి మాజీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సాయిబాబా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్, రాజు, మీసాల ప్రసాద్,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ(ఎం) అభ్యర్థిది

# ప్రజా ఉద్యమ చరిత్ర ఆదరించి గెలిపించండి

సీపీఐ(ఎం) అభ్యర్థిది ప్రజా ఉద్యమ చరిత్ర ఆదరించి గెలిపించండి%--% కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

19న జహంగీర్ నామినేషన్

హాజరుకానున్న ఏచూరి, బృందాకరత్


ఆలేరుటౌన్:

సాధారణ నిరుపేద కుటుంబం నుంచి వచ్చి, 35 సంవత్సరాలుగా ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్‌ను ఆదరించి గెలిపించాలని కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు కోరారు. యాదాద్రిభువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ కేంద్రంలోని లక్ష్మీగార్డెన్‌లో సోమవారం సీపీఐ(ఎం) నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నాయకులు ఎంఏ ఇక్బాల్, దుపటి వెంకటేష్, బోలగాని జయరాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చెరుపల్లి మాట్లాడుతూ.. కాంగ్రెస్ అభ్యర్థి శ్యామల కిరణ్‌కుమార్ రెడ్డిని, బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశంను నియోజకవర్గంలో ప్రజలు ఎవరూ గుర్తు పట్టరన్నారు. బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరిన బూర నర్సయ్యగౌడ్‌తోపాటు ఇతర పార్టీల అభ్యర్థులందరూ.. డబ్బులు సంపాదించడం, ఆస్తులను కాపాడు కోవడం కోసం తరచూ పార్టీలు మారుతూ పోటీలో ఉంటున్నారని విమర్శించారు. సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ నీతి నిజాయితీతో పాటు మచ్చలేని మనిషి అని చెప్పారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి జహంగీర్‌ను గెలిపించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. బీజేపీ దేశంలో ప్రమాదకరమైన పార్టీగా మారిందన్నారు. ప్రశ్నించే వారిని అణగదొక్కడం, సీబీఐ ఈడీ, సీఐడీతో బెదిరింపులు, కేసులు, అరెస్టు చేయించడంతో ప్రతిపక్షాలను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. హిందూ ముస్లిముల మధ్య తగాదాలు పెంచుతున్నారన్నారు. ఎదురు నిలబడి ప్రశ్నిస్తున్న ప్రాంతీయ పార్టీల నాయకులు కేజ్రీవాల్, కవిత వంటి నాయకులను ఈడీ, సీఐడీ, సీబీఐ సంస్థలతో అరెస్టు చేయించి జైళ్లలో పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఏర్పర్చిన రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నారన్నారు. దేశంలో 50 ఏండ్ల తర్వాత




ప్రతిపక్షాలన్నీ ఒకే వేదికపైకి వచ్చి బీజేపీ విధానాలను నిరసిస్తూ.. ఢిల్లీలో రాంలీలా మైదానంలో సభ ఏర్పాటు చేశారని చెప్పారు.
సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండి జహంగీర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌లో అనేక పదవులు పొంది ఆ తర్వాత బీజేపీలో చేరి ఆస్తులు కాపాడుకోవడానికి బూర నర్సయ్యగౌడ్ మళ్లీ పోటీ చేస్తున్నారని చెప్పారు. సీపీఐ(ఎం) ఉద్యమ ఫలితంగానే ఆలేరు గొలనుకొండలో, మాటూరులో భూ పంపిణీ జరిగిందని చెప్పారు. పిట్టలగూడెంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశామన్నారు. కట్కూరి సుశీలాదేవి, రాఘవరెడ్డి, ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి లాంటి కమ్యూనిస్టులు ఏనాడూ పదవుల కోసం పాకులాడ లేదని, ప్రజల కోసమే బతికారని చెప్పారు. తాను 1992 నుంచి ప్రజా ఉద్యమంలో ఉన్నానని, ఏనాడూ పదవుల కోసం ఎదురు చూడలేదని అన్నారు. ప్రజాసమస్యలపై నిత్యం పోరాడే తనకు ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఏప్రిల్ 19వ తేదీన నామినేషన్ కార్యక్రమానికి సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకారత్ హాజరవుతారని చెప్పారు. రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ జగదీష్ మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మంగ నరసింహులు, కల్లూరు మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ కోరుట్ల నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం



ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

కోరుట్ల కోర్టు బార్ 2024 -25 సంవత్సరానికి ఎన్నికైన బార్ అసోసియేషన్ కోరుట్ల నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం కోరుట్ల కోర్టు బార్ అసోసియేషన్ హాల్లో న్యాయమూర్తి సమక్షంలో సోమవారం రోజున ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షులుగా తన్నీరు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా తోట ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా సుతారి శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా మద్దుల రోజా,లేడీ రిప్రజెంటేటివ్ గా చాప వందన, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా కస్తూరి రమేష్ మరియు కొంపల్లి సురేష్, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా సయ్యద్ అనాసద్దీన్,ఊరడి నరేందర్ మరియు

దీప గారలు ప్రమాణ స్వీకారం చేశారు.నూతన కార్యవర్గ సభ్యులను ఎలక్షన్ ఆఫీసర్స్ శ్రీ మచ్చ రమణమూర్తి, చిన్న విశ్వనాథం,ఓటారికారి శ్రీనివాస్,మరియు సంఘ విజయ్ సాయి లు శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు . ఈ కార్యక్రమానికి సివిల్ జడ్జ్ కే.పావని,బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాదులు జూనియర్ న్యాయవాదులు మరియు మహిళ న్యాయవాదులు హాజరై కొత్త కార్యవర్గ సభ్యులను అభినందించారు.

## ఐలాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఐ.ఎఫ్.ఏ యూత్ ఆధ్వర్యంలో కొత్త పంపుసెట్ సామగ్రి అందజేత



ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

కోరుట్ల మండలం ఐలాపూర్ ప్రాథమిక పాఠశాలలో బోర్ పాయింట్ లో పంపుసెట్ పడిపోగా గ్రామంలోని ఐ.ఎఫ్.ఏ యూత్ సభ్యులు 20,000 రూపాయలతో బోర్ పాయింట్ ని శుభ్రం చేయించి, కొత్త పంపుసెట్ ని మరియు దానికి కావాల్సిన సామాగ్రిని పాఠశాల కి అందజేశారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అక్కనపెల్లి వెంకట రమణ,యూత్ సభ్యులు పన్నాల అంజిరెడ్డి, నగునూరి భార్గవ్, రేగుల లక్ష్మణ్, గొడికె వినోద్, పొట్ట ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అభినందన పత్రాన్ని అందజేసిన... - సెక్రటరీ అల్లం సతీష్



ప్రజా గొంతుక ఓదెల :

ఓదెల గ్రామానికి చెందిన ముంజాల లక్ష్మి ఇద్దరూ అందులకు చూపును ప్రసాదించినందుకు సంస్మరణ సభలో అభినందన పత్రాన్ని అందజేస్తున్న , సదా శయ ఫౌండేషన్ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ అల్లం సతీష్, సభ్యులు సంతోష్ , కుటుంబ సభ్యులు మహేందర్, రాజు, ముంజాల మధు , తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

పెద్దవంగర ఏప్రిల్ 1(ప్రజా గొంతుక )

మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం" ఆధ్వర్యంలో "బేటి బచావో" "బేటి పడావో"
అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథి గా సిడబ్ల్యుసి చైర్ పర్సన్ నాగవాణి విచ్చేసి బాల్య వివాహాలు మరియు లైంగిక వేదింపులు గురించి తెలియజేశారు మరియు ఎవరికి అయిన బాల్య వివాహాలు చేస్తే వాళ్ళు చట్ట రీత్యా నేరస్తులు అవుతారు అని తెలియ చేయడము జరిగింది,జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ నలమాస అరుణ మాట్లాడుతూ బేటీ బచావో బేటీ పఢావో కార్యక్రమం గురించి తెలియజేశారు మరియు డిహెచ్ఈ డబ్ల్యూ యొక్క ప్రాధాన్యత గురించి పిల్లలకి తెలియజేశారు.బాలికలు అన్నీ రంగాలలో ముందు ఉండాలని అన్నారు.తరువాత సూపర్వైసర్ కవిత పోషకాహారం గురించి వివరించారు.ఈ కార్యక్రమములో తాత్కాలిక హెడ్ మాస్టర్,ఇతర ఉపాధ్యాయునులు మరియు విద్యార్థులు మొత్తం 200మంది మరియు మహిళా సాధికారత కేంద్రం స్టాఫ్ అరుణ సంధ్యారాణి,తదితరులు పాల్గొన్నారు.

## ఎండలు మండుతున్నాయి..

# జాగ్రత్తలు తీసుకోండి




రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

హైదరాబాద్

ఏప్రిల్, మే నెలల్లో అధిక ఉష్ణోగ్రతతో కూడిన ఎండలు ఉన్నందున వడదెబ్బ, డీ-హైడ్రేషన్ తదితర వ్యాధులకు గురికాకుండా ప్రజలను చైతన్యవంతులను చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తాగునీటి సరఫరా, అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో చేపట్టాల్సిన ముందు జాగ్రత్త చర్యలు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, ధాన్యం కొనుగోలు అంశాలపై జిల్లా కలెక్టర్లతో సోమవారం ఆమె హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు బుర్రా వెంకటేశం, దాన కిషోర్, క్రిష్టినా చోంగ్తు, సందీప్ సుల్తానియా, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, సీడీఎంఏ దివ్య, విద్యా శాఖ కమిషనర్ దేవసేన, కుటుంబ ఆరోగ్య శాఖ కమిషనర్ కర్ణన్, జలమండలి ఎండీ సుదర్శన్‌రెడ్డి, సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ ఈ రెండు మాసాల్లో ఉత్తర తెలంగాణా ఉమ్మడి జిల్లాలైన ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మంలో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు చేరుకుని తీవ్రమైన వడగాల్పులు వీచే అవకాశముందని తెలిపారు. అందువల్ల వేసవిలో చేపట్టాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై ప్రజలకు తగిన అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటికే అన్ని జిల్లాలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఐవీ ఫ్లూయిడ్లు, ఇతర మందులను పెద్ద మొత్తంలో పంపిణీ చేశామనీ, వాటన్నింటినీ సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో అందుబాటులో ఉంచామని వెల్లడించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఆశా కార్యకర్తలతో పాటు ఉపాధి హామీ పనుల కేంద్రాలవద్ద కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఉదయం 11 గంటలనుండి సాయంత్రం 4 గంటల మధ్య పిల్లలు, వద్ధులు బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏ ఒక్కరు కూడా ఎండదెబ్బ బారిన పడకుండా ముందు జాగ్రత చర్యలను చేపట్టాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.

మంచినీటి సరఫరా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులు

మంచినీటి సరఫరాను మరింత సమర్థవంతంగా అందించేందుకు ప్రతీ మండల, గ్రామ స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమిస్తున్నట్టు సీఎస్ తెలిపారు. ప్రతీ రోజు మంచినీటి సరఫరాను పర్యవేక్షించటానికి మండలానికి జిల్లా స్థాయి అధికారినీ, వార్డు, గ్రామానికి మండల స్థాయి అధికారిని నియమిస్తున్నట్టు చెప్పారు. స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ ఆధ్వర్యంలో మొత్తం జిల్లాలో ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తారని తెలిపారు. ఏ గ్రామంలోనైనా మంచినీటి సరఫరాకు ఆటంకాలు ఏర్పడితే, ఆయా గ్రామాల్లోని వ్యవసాయ బావుల నుంచి అద్దె ప్రాతిపదికపై నీటిని సరఫరా చేయాలని సూచించారు. వాటర్ ట్యాంకర్ల ద్వారా కూడా నీటిని అందించాలన్నారు. ఇప్పటికే, అన్ని గ్రామాలు, వార్డులలోని బోరుబావుల మరమ్మతులు, ఫ్లషింగ్‌లను పూర్తి చేయడంతోపాటు పైప్‌లైన్ల లీకేజీలను అరికట్టినట్టు సీఎస్ తెలిపారు.

కృష్ణా జలాల విడుదల

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి పాలేరు జలాశయానికి తాగునీటి అవసరాలకు ఉదయం కృష్ణా జలాలను విడుదల చేసినట్టు సీఎస్ వెల్లడించారు. వీటిని పాలేరు ప్రాజెక్టుకు చేర్చేలా నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల కలెక్టర్లు తగు జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశించారు.

7,149 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

యాసంగి ధాన్యం కొనుగోలుకు రాష్ట్రంలో 7,149 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామనీ, మరో నాలుగైదు రోజుల్లో ఈ కేంద్రాలన్నీ ప్రారంభమవుతాయని సీఎస్ తెలిపారు. ఇప్పటికే ప్రారంభమైన కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు ముమ్మరంగా సాగుతున్నాయని చెప్పారు. గ్రామాల్లో ప్రయివేటు కాంటాలను తెరిచి ఎంఎస్‌పీ కన్నా తక్కువ ధరకు కొనుగోళ్లు చేసే వారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో మన ఊరు -మనబడి కార్యక్రమం కింద అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న పనులన్నింటినీ సంబంధిత ఏజెన్సీల ద్వారా వెంటనే ప్రారంభించి, వాటి పురోగతిని పర్యవేక్షించాలని కలెక్టర్లను సీఎస్ ఆదేశించారు.

# 'ట్యాక్స్' టెర్రరిజం

ప్రతిపక్షం లేని ప్రజాతంత్ర వ్యవస్థను సృష్టించడం కోసం మోడీ సారథ్యంలోని బీజేపీ ప్రభుత్వం వేయని ఎత్తులు లేవు. ఆర్థికంగా ప్రతిపక్షం పీక నొక్కడం ద్వారా 'కాంగ్రెస్ ముక్త్ భారత్' అన్న మోడీ 'కల' నెరవేర్చుకునేం దుకు ఇదొక పన్నాగం కావచ్చు. దేశంలో అధికార పక్ష నేతల నుంచి కార్పొరేట్ సంస్థల అధినేతల వరకు ఎంతో మంది పన్ను ఎగవేతదారులున్నారు. అంతేందుకు నిన్నగాక మొన్న నీరవ్ మోడీ ఆస్తులు వేలానికి లండన్ కోర్టు అనుమతి ఇచ్చింది. సదరు నేత మన దేశానికి చెల్లించాల్సిన పన్ను బకాయిలెంత? దేశం వదిలి పారిపోయిన విజరుమాల్యాలెందరు? అలాంటి వారిని వదిలేసి అసలు పన్నే కట్టనక్కరలేని రాజకీయ పార్టీలకు జరిమానాలు విధిస్తూ నోటీసులు మీద నోటీసులు జారీ చేయడం దేనికి సంకేతం? అంటే 'విశ్వగురు'కు ఎక్కడో ఓటమి భయం పట్టుకుంది. 370 గ్యారంటీ అంటూ మోగించిన కంచు ఢంకా ఇప్పుడెందుకో ఓటుపోతుంది.

కాంగ్రెస్ సహా సీపీఐ, సీపీఐ(ఎం)లకు సైతం ఆర్థిక శాఖ నోటీసులు జారీ చేసింది. లెక్కలు సరిగ్గా లేవంటున్న మొత్తం రూ.లక్షల్లో ఉంటే, వీరు విధించిన జరిమానాలు మాత్రం కోట్లలో ఉండటం విచిత్రం. మోడీ లక్ష్య సాధనకోసం ఆదాయపు పన్ను శాఖ నిర్లజ్జగా తన శాఖ సకల నియమాలను బాహాటంగా ఉల్లంఘించి బీజేపీ చేతిలో పరిచారికగా మారింది. మొత్తంమీద కాంగ్రెస్‌కు సంబంధించిన 11 బ్యాంకు ఖాతాలను స్తంభింపచేసింది. ఎన్నికలు జరగనున్న సమయంలో ఇలా ప్రధాన ప్రతిపక్ష పార్టీ బ్యాంకు ఖాతాలు జప్తు చేయడం అంటే ఆ పార్టీని ఆర్థికంగా నిస్తేజం చేయడమే. అంటే ఎన్నికల సమయంలో కాంగ్రెస్ తమ నాయకుల పర్యటన కోసం కనీసం రైలు టికెట్లు కొనే స్థితిలో కూడా లేకుండా చేయాలని మోడీ ప్రభుత్వం ఆలోచన. లెక్కలు చూపడంలో కాంగ్రెస్ నెల రోజులు ఆలస్యం చేసిందట. ఇంకా విచిత్రం ఏమిటంటే ఆదాయపు పన్ను శాఖ అధికారులు కాంగ్రెస్ ఖాతాలున్న బ్యాంకులకు వెళ్లి అక్కడి సిబ్బందిని బెదిరించి, భయపెట్టి కాంగ్రెస్ ఖాతాల నుంచి రూ.115 కోట్లు ఆదాయపు పన్ను శాఖకు బదిలీ చేయించుకుంది. ఈ క్రమం అంతా చూస్తూ ఉంటే మోడీ ప్రభుత్వ తాత్పర్యమేమిటో ఎవరో చెప్పాల్సిన పనిలేదు. 2017-18 నాటి లెక్కలు చూపనందుకు కూడా కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలను జప్తు చేశారట. ఇంతకుముందు ఆరేండ్ల తరవాత పాత కేసులు తవ్వి తీసేవారు కాదు. 2022లో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టి నప్పుడు ఆరేండ్ల గడువు కాస్తా మూడేండ్లకు తగ్గించారు కదా! మరి ఈ దాడులేంటి?

నిజానికి రాజకీయ పార్టీలు ఆదాయం పన్ను చెల్లించనవసరం లేదు, కానీ లెక్కలు మాత్రం ఆదాయపు పన్ను శాఖకు అందజేయాలి. ఈ విషయంలో కాంగ్రెస్ పొరపాటు చేసిందనే అనుకున్నా బ్యాంకు ఖాతాలు జప్తు చేయించడానికి ఎన్నుకున్న సమయం ప్రభుత్వ ఉద్దేశం ఏమిటో స్పష్టంగానే తెలుస్తోంది. కాంగ్రెస్ చూపాల్సిన లెక్కల్లో 0.7 శాతం లెక్కలు చూపనందుకే ఇంత తీవ్రమైన చర్య తీసుకోవడం వెనక




విపక్షాలను ఎన్నికల సమయంలో ఆర్థికంగా అశక్తం చేయాలన్న కుట్ర దాగి ఉందనుకోవడానికన్నా మించిన కారణం ఏమీ కనిపించడం లేదు. ప్రజాస్వామ్యం గొంతు నొక్కడానికే తమ బ్యాంకు ఖాతాలు జప్తు చేశారని కాంగ్రెస్ ఆక్రోశించింది. సీపీఐ(ఎం) సైతం ' మేం ఎలాంటి తప్పు చేయలేదని, ఢిల్లీ హైకోర్టు ఆదేశాల మేరకు మేం వ్యవహరిస్తున్నామని' స్పష్టం చేసింది. అయినా, ఆదాయ పన్ను శాఖ తమ నోటీసుల పర్వం కొనసాగిస్తూనే ఉంది. ప్రభుత్వం కాంగ్రెస్ విషయంలోనో, వామపక్షాలపైనో ఈ దుర్నీతికి పాల్పడిందని సరిపెట్టుకోవడానికి వీల్లేదు. ప్రజాస్వామ్యంలో విశ్వాసం ఉన్న వారందరూ తీవ్రంగా పట్టించుకోవలసిన అంశమిది.

ఎన్నికల బాండ్లలో బీజేపీ బండారం బయటపడిన వెనువెంటనే కేంద్రం కాంగ్రెస్‌పై ఆదాయ పన్ను శాఖను ఉసిగొల్పింది. ఎన్నికల ముంగిట లెక్కా పత్రం, హద్దూ పద్దూ లేని జరిమానాలు విధించి ప్రతిపక్షాలను ఎన్నికల ప్రచారం కూడా చేసుకోనియకుండా ముందే ముందరి కాళ్లకు బంధాలు వేస్తోంది అధికార పక్షం. కాబట్టి ఇది ముమ్మాటికీ 'ట్యాక్స్ టెర్రరిజ'మే. ఒక్క మాటలో చెప్పాలంటే అన్ని దర్యాప్తు సంస్థలు బీజేపీ అనుబంధ విభాగాలుగా పనిచేస్తున్నాయి. మరో వైపు జార?ండ్ (మాజీ) సీఎం సోరెన్, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌లను అరెస్టు చేయడం, ఇతరులను దర్యాప్తుల పేరుతో వేధించడం, ఇదంతా గమనిస్తే ఎన్నికల్లో ఓటమి కమల దళాన్ని ఎంతలా కలవరపెడుతోందో అర్థమవు తుంది. కాంగ్రెస్ ముక్త్ భారత్ కాదు వీరి లక్ష్యం. ప్రతిపక్ష ముక్తి భారత్. ఏక పార్టీ వ్యవస్థ. రష్యాలో ప్రతిపక్ష నాయకుడు నవలానీ బ్యాంకు ఖాతాలను ఇలాగే జప్తు చేస్తే%ా% వాటిని కోర్టు రద్దుచేసింది. పాకిస్తాన్‌లో ఇమ్రాన్‌ఖాన్ ప్రధానిగా ఉన్నప్పుడు షాబాజ్ ఖాతాలు ఇలాగే జప్తు చేయించారు. మన ప్రజాస్వామ్యాన్ని ప్రజాస్వామ్య ఛాయలు ఇసుమంతైనా లేని దేశాల స్థాయికి దిగజారుస్తున్నారు. చట్ట విరుద్ధంగా ప్రతిపక్షాల రెక్కలు కత్తిరించడానికి చట్టాన్నే దుర్వినియోగం చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకే చేటు. జన జాగృతే దీనికి నిష్కృతి.